


## ఘనంగా ముగిసిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025

- విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

16వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 09, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





## స్థానిక సమరానికి దగ్గరపడుతున్న..

# ముహూర్తం

16 లో..

- ఈనెల 15 లోపు షెడ్యూల్ ప్రకటించే అవకాశం
- ఈనెల 11న కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమావేశం
- ఈనెల 15న పోలింగ్ కేంద్రాల వివరాల ప్రచురణ
- ఈనెల 10న ఎంపీటీసీ, జడ్పీటీసి స్థానాల ఓటర్ల జాబితాల ప్రకటన

### రెండు విడతల్లో స్థానిక ఎన్నికలు

స్థానిక సమరానికి ఇక ముహూర్తం దగ్గర పడుతుంది. సంవత్సర కాలంగా ఎన్నికలు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్న వివిధ పార్టీల శ్రేణులకు వారం రోజులలోపే ఎన్నికల కమిషన్ తీపి కబురు చెప్పే అవకాశం మెండుగా కనిపిస్తుంది. ఈనెల 15న స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ హడావుడి చూస్తుంటే నోటిఫికేషన్ సమయం దగ్గర పడినట్లు స్పష్టం అవుతుంది. ఈనెల 11న కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమావేశం నిర్వహించనున్నారు. ఈనెల 10న ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాల ఓటర్ల జాబితాలను ఆయా జిల్లా పరిషత్ మండల పరిషత్తులలో పరిశీలన నిమిత్తం ప్రదర్శించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు అదే పనిలో ఉన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

ఈనెల 15న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించాలని ఆదేశించారు. దీంతో అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సౌకర్యాలు ఉన్నాయా భవనాల పరిస్థితి ఎలా ఉంది పరిశీలిస్తున్నారు. పోలింగ్కు అనువుగా ఉన్నచోటే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 10వ తేదీ వరకు రిటర్నింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది నియామకం 12వ తేదీలోగా జిల్లా,



## భద్రాద్రి రామయ్య సేవలో..

# చినజీయర్‌స్వామి

- భక్తులను మంత్రముగ్ధులను చేసిన చిన్నజీయర్‌స్వామి వారి ప్రవచనాలు
- ప్రవచనాలలో పాల్గొన్న వందలాది మంది భక్తులు

8 వ పేజీలో...



2 వ పేజీలో...

## అంతర్ పంటల సాగుద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ములకలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. శనివారం ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈక్రమంలో స్థానిక పిహెచ్‌సిలో మట్టితో తయారు చేసిన ఇటుకలతో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారు చేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాతూరులో ఈదర మురళి అనే రైతు సాగు చేస్తున్నటువంటి ఫామ్ పౌండ్‌లో చేపల పెంపకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇంకా ఫామ్ పౌండ్ అభివృద్ధి పరచడానికి ఏ రకం చేపల

## స్థానిక సమరానికి దగ్గర పడుతున్న ముహూర్తం

(మొదటి పేజీ తరువాయి..)

మండల స్థాయిలో క్షేత్రస్థాయి సిబ్బంది కి శిక్షణా తరగతులు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈనెల 15 లోపు పోలింగ్ అధికారులు అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు పనిలో నిమగ్నమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల స్థాయిలో కలెక్టర్లు ఎన్నికల నిర్వహణ పనుల్లో మునిగితేలుతున్నారు. రిజర్వేషన్లు ప్రకటిస్తే ఇక రాజకీయ పార్టీ శ్రేణుల్లో మరింత వేడి రానుంది. కాగా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలను ఎంపీటీసీ జెడ్పిటిసి నియోజక వర్గాల వారీగా విభజించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధం అవుతుంది. మొదటి విడతలో మండల పరిషత్, పరిషత్ ఎన్నికలు రెండో విడతలో గ్రామపంచాయతీలో ఎన్నికలు పూర్తిచేసేలా కసరత్తు చేస్తుంది. మార్చి 5 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు అడ్డంకులు లేకుండా ఉండే విధంగా ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసేందుకు ఎన్నికల సంఘం కార్యాచరణ రూపొందిస్తుంది. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించారు. ఈసారి మాత్రం రెండు విడతల్లోనే ఎన్నికలు జరిపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా 15లోగా పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసి ప్రచురణ చేయాలి. ఈనెల 4,5 తేదీలలో మాస్టర్ ట్రైనర్ల శిక్షణ హైదరాబాదులో పూర్తి చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఆయా జిల్లాలలోని ఎన్నికల సిబ్బందికి ఇచ్చే శిక్షణ ఈ నెల 12 లోపు పూర్తి చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 15 లోపు శిక్షణ పూర్తి చేయించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రచురించిన అనంతరం అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కరించి ఎంపికైన తొలి జాబితాలను ఈనెల 15న ప్రచురించాల్సి ఉంటుంది. కాగా ఎన్నికల గుర్తులపై ఎన్నికల సంఘం నోటిఫికేషన్ శుక్రవారం ప్రకటించింది. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పార్టీల గుర్తులపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు ఆదేశాలు ఆయా జిల్లా కలెక్టర్లకు జారీ చేయడంతో ఇక ఎన్నికల హడావుడి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. వివిధ పార్టీల శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు. కొంతకాలంగా క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ఏర్పాటు చేసుకున్న ఆయా పార్టీల నాయకులు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో కథనరంగంలోకి దూకనున్నారు.

# హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు

**- గెలుపే లక్ష్యంగా పోటీపడిన జట్లు**
**- రెండవ రోజు ఘనంగా వార్తా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్**
**- ఆసక్తిగా తిలకించిన క్రీడాభిమానులు, పట్టణ ప్రజలు**
**- టాస్‌వేసి ప్రారంభించిన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 – ప్రభాతవార్త:**

ఎప్పుడూ బిజీబిజీగా విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులంతా కొద్దిసేపు ఆటవిడుపుగా పోటీ పడ్డారు. తమ ప్రతిభా పాటవాలు విధి నిర్వహణలోనే కాదు క్రీడల్లో కూడా ఉందని నిరూపించేందుకు ఒక జట్టుపై మరొక జట్టు గెలుపే లక్ష్యంగా పోటీ పడ్డారు. వార్తా దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ శనివారం రెండవరోజు కొనసాగింది. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన క్రీడాకారులు తమ వైపు దూసుకొచ్చే బంతులను బ్యాట్‌తో కొట్టి బౌండరీలు దాటించారు. తమ ప్రత్యర్థి జట్టుపై ఎలాగైనా సరే గెలుపు సాధించాలని హోరాహోరీగా తలపడ్డారు. ఎంత హోరాహోరీగా జరిగినా కానీ క్రీడాకారులంతా స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం మరి విశేషం.

రెండవరోజు క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి బత్తుల రామారావు పాల్గొని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రతీ ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని అన్నారు. మన దైనందిన జీవితంలో ఉద్యోగ విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగానే ఉంటాయని, అప్పుడప్పుడు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం చాలా రిలీఫ్‌గా ఉంటుందని అన్నారు. వార్తా పత్రిక ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారులకు మౌలిక వసతులు కల్పించడం, అందరినీ ఒక చోటకు చేర్చడం సాధారణమైన విషయం కాదని, ఇందుకు కష్టపడి ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వార్తల సేకరణతో పాటు సామాజిక కార్యక్రమాల్లో వార్తా పత్రిక ముందంజలో ఉందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తట్టుకొని స్థిరంగా నిలబడటం సాధారణమైన విషయం కాదని అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను



ప్రారంభించారు. బ్యాటింగ్ చేసి అందరిని ఉత్తేజపర్చారు. భద్రాచలం జడ్జి వాంకుడోత్ శివనాయక్ పాల్గొని బ్యాటింగ్ చేశారు. మంచిగా బ్యాటింగ్ చేశారు.

**– హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు...**

రెండవ రోజు వార్తా దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా జరిగింది. బౌలర్లు బ్యాటింగ్ చేసే వారిని ఎలాగైనా ఔట్ చేయాలని బంతులు విసురుతుంటే బ్యాటింగ్ చేసే వారు మాత్రం ఆ బంతులను ఎలాగైనా సరే ఫోర్, సిక్సులు కొట్టాలని, ఒకటి రెండు పరుగులు రావాలని, తమ టీమ్‌లు గెలుపొందాలని తలపడ్డారు. 11 మంది టీమ్‌గా ఆడే ఈ పోటీల్లో ఫీల్డింగ్ చేసే వారంతా బ్యాట్‌మెన్ కొట్టే బంతులను బంధించే క్రమంలో నిమగ్నమయ్యారు. ఇలా అందరూ తమవంతుగా క్రీడా పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపర్చారు. రెండవ రోజు తొలిమ్యాచ్ జుడీషియల్ వర్సెస్ మీడియా1కు మధ్య జరిగింది. ఈ జట్టులో మీడియా1 జట్టు ఘన విజయం సాధించింది. మద్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్‌లో కలెక్టరేట్ వర్సెస్ మీడియా2 జట్టు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో కలెక్టరేట్ టీమ్ విజయం సాధించింది. మూడవ మ్యాచ్‌లో పోలీస్ వరెన్సస్ టీచర్ల జట్టుకు పోటీ జరిగింది. ఈ పోటీల్లో టీచర్స్ 11 జట్టుపై పోలీసుల జట్టు ఘన విజయం సాధించింది.



## అంతర్ పంటల సాగుద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుదో తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఒక్క పంటపైనే ఆధారపడకుండా అంతర్ పంటలు చేపల పెంపకం, మునగ, నాటు కోళ్ళు, తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అన్నారు. అదే విధంగా పంట చేనులో ఫారం ఫాండ్లు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా తీయడం జరుగుతుందని ఈ ఫారం ఫాండ్లలో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ రేవతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

**- టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్‌సింగ్ నాయక్**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 – ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలో 10వ రాష్ట్ర స్థాయి గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ షటిల్ వెటర్న్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కొత్తగూడెంలో ప్రారంభమై నేటికీ మూడవ రోజు విజయవంతంగా ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ . సావిత్రి గారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024-2025 కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ పాల్గొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... క్రీడలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తామెప్పుడు ముందుంటామని ఈ రాష్ట్ర సాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయి క్రీడలలో ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన క్రీడాకారులు ఘనమైన గొప్ప విజయాలు సాధించి జిల్లాకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా క్రీడలలో అద్భుతంగా రాణించిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రం లాల్ సింగ్ నాయక్ నిర్వాహకులతో కలిసి అందించారు. అనంతరం బ్యాడ్మింటన్ నిర్వహకులు లాల్ సింగ్ నాయక్‌ని శాలువాతో సన్మానించి మెమోంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా చైర్మన్ కె మహిధర్ మాలోత్ రవి, భూక్యా కిరణ్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి శంకర్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 8 – ప్రభాతవార్త:**

తన ఆటో ఎక్కిన యువతితో చెడుగా ప్రవర్తించిన ఆటో డ్రైవర్‌పై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. కొత్తగూడెం పాత డిపో సెంటర్‌లో శనివారం మద్యాహ్నం 12 గంటల సమయంలో సరిగా మాటలు రాని యువతి ఆటో ఎక్కి సదరు ఆటో డ్రైవర్ ఫోన్ నుంచి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. సదరు యువతి తల్లిదండ్రులు ఆ ఆటోడ్రైవర్‌తో రాజీవ్‌పార్కు వద్ద ఉన్న తమ ఇంటికి తీసుకురమ్మని చెప్పగా సదరు ఆటో డ్రైవర్ ఆ యువతిని హేమచంద్రాపురం వైపు తీసుకెళ్లి సదరు యువతితో చెడుగా ప్రవర్తిస్తుండగా ఆ యువతి అక్కడి నుంచి తప్పించుకొని ఇంటికి వచ్చేసింది. జరిగిన విషయాన్ని తెలపడంతో సదరు యువతి తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు ఆటో డ్రైవర్ ఆచూకీ కోసం గాలిస్తుండగా శనివారం సాయంత్రం సమయంలో సదరు ఆటో డ్రైవర్ తప్పించుకునే క్రమంలో 7హిల్స్ వద్ద ఆగిఉన్న వ్యాగినర్ కారును ఢీకొట్టాడు. అది గమనించిన సదరు యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆటో డ్రైవర్‌ను పట్టుకొని కొట్టి పోలీసులకు అప్పగించారు.




## సింగరేణి అధికారులకు పీఆర్పీ చెల్లించాలి

**- మణుగూరుఏరియా సీఎంవోఏఐ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులందరికీ పర్ఫామెన్స్ రిలేటెడ్ పే(పీఆర్పీ) 2020-23కు సంబంధించి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎంవోఏఐ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీపతిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే సమస్యను సింగరేణి సీఅండ్ఎండీ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పీఆర్పీ చెల్లింపు విషయంలో జాప్యం జరుగుతుందన్నారు. 2024నవంబర్ 25న అధికారుల సంఘంలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీఅభయాంజనేయ విష్వక్సేన సహిత శ్రీపద్మావతి ఆండాళ్ సమేత శ్రీశ్రీ వేంకటేశ్వరస్వామివారి 10వ వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా అధికారులు, కార్మికసంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 1 నుంచి 4 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ బ్రహ్మోత్సవాల్లో పెద్దఎత్తున సింగరేణీయుల కుటుంబాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏరియా అధికారులు లక్ష్మీపతిగౌడ్, డి.వెంకటేశ్వర్లు, కె.వెంకట్రావు, ఎస్.రమేష్, ఆర్.శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ లెవల్ స్పోర్ట్స్‌మీట్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*

మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో జిల్లా నెహ్రూ యువకేంద్రం వారి సహకారంతో కేసీఆర్‌నగర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను శనివారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, 200మీటర్ల రన్నింగ్ పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య, కేసీఆర్ నగర్ యూత్‌క్లబ్ ప్రెసిడెంట్ బి.మురళీకృష్ణ, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, సీనియర్ కామర్స్ లెక్చరర్ జి.రామతిరుపతి, కోచ్ ఎం.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రాట్యూటీ సర్వీసు బకాయిలను వెంటనే మంజూరుచేయాలి

**- మణుగూరు ఏరియా మాజీ సింగరేణి ఉద్యోగి, కార్మికసంఘం నేత మండవ పిచ్చేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2017-18 సంవత్సరంలో పదవీవిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు లేబర్‌కోర్టు నుంచి వచ్చిన తీర్పుమేరకు వారికి రావాల్సిన గ్రాట్యూటీ సర్వీసు బకాయిలను వెంటనే మంజూరుచేయాలని ఏరియా మాజీ సింగరేణి ఉద్యోగి, కార్మికసంఘం నేత మండవ పిచ్చేశ్వరరావు కోరారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్‌క్లబ్ ఆవరణలో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత జూలై మాసంలో హైకోర్టు న్యాయవాది భరత్‌కుమార్ ఆధ్వర్యంలో 105మంది లేబర్‌కోర్టును ఆశ్రయించగా 104మంది విశ్రాంత ఉద్యోగులకు తీర్పు అనుకూలంగా వచ్చిందన్నారు. అందరికీ తీర్పు పత్రులను అందజేయడం జరిగిందన్నారు. సుమారు 8సంవత్సరాల క్రితం గ్రాట్యూటీ కేవలం రూ.10లక్షలు పొందినవారికి నేడు వారి సర్వీసును బట్టి రూ.20లక్షలకు ఎంత కోల్పోయారో అంత అందజేయ వలసిందిగా లేబర్‌కోర్టు తీర్పు వచ్చిందని, సింగరేణి చరిత్రలో ఇది అరుదైన విషయంగా భావించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉద్యోగులు కె.సుదర్శన్, జె.నాగేంద్రబాబు, ఎం.సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలి

**- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి రైల్వేగేటు కూనవరం వరకు అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం సమితిసింగారం గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు మధ్యలో తవ్వకాలు చేయడం కారణంగా తీవ్ర ట్రాఫిక్ ఉండడంతో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత అధికారులు రోడ్డును బాగుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శివర్గసభ్యులు దామల్ల వెంకన్న, దొడ్డి నిర్మల, కమలమ్మ, విజయ, ఐలమ్మ, స్వరూప, పద్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం గ్రామంలో గుడి నిర్మాణం వెంకటనే పూర్తిచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



మణుగూరు మండలం కొమ్ముగూడెం గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ గుడిని వెంటనే పూర్తిచేయాలని మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు ఈసం సూరిబాబు, జాయింట్ సెక్రెటరీ పూనెం రమేష్‌లు అన్నారు. శనివారం వారు కొమ్ముగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మగుడిని సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ యాజమాన్యం మాటలుతప్ప చేతలు లేవని అన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన కొమ్ముగూడెంలో అనేకసమస్యలు ఉన్నాయన్నారు. ఎక్కడా ఒక్క అభివృద్ధి పనికూడా పూర్తికాలేదన్నారు. సింగరేణి యాజమాన్యం ఇచ్చినమాట ప్రకారం గుడిని త్వరగా పూర్తిచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గనెబోయిన రాము, గొగ్గల కోటి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల వేలం పాట

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8.*

ఈనెల 16వ తేది నుండి నుండి 18వ తేది వరకు రేగుల గండి లో అశ్వాపురం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లింగమంతుని జాతరలో దుకాణాల నిర్వహణ నిమిత్తం వేలంపాటను శనివారం అశ్వాపురం లోని రామాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంపాటలో పాడుకున్న దుకాణాలదారులు కమిటీ నిర్ణయాలకు లోబడి నడుచుకోవాలని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగమంతుని జాతర కమిటీ నిర్వాహకులు, యాదవ కుల పెద్దలు,గ్రామస్థులు , పాల్గొన్నారు.

## మణుగూరు ఆధార్‌సెంటర్లలో తక్షణమే సేవలు అందించాలి

**- బీఆర్ఎస్‌పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



మణుగూరులోని ప్రభుత్వ మీసేవా కేంద్రం పనిచేయక రోజులు గడుస్తున్నా పట్టించుకునేవారే లేరని ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రజలకు ఆధార్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ప్రజలు ఆధార్‌సేవలు అందకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంబేద్కర్ సెంటర్‌లోని ఎస్‌బీఐలో ఉన్న ఆధార్ కేంద్రం కూడా పనిచేయడం లేదన్నారు. ఈ రెండు కేంద్రాలు పనిచేయకపోవడంతో ఆధార్‌లో మార్పులుచేర్పులు చేయాలనుకునేవారు కొత్తగా తీయించుకునేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆధార్‌కేంద్రాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజలు కాంగ్రెస్ హామీలను నమ్మేపరిస్థితి లేదు

**- తెలంగాణ, కర్నాటక ఎఫెక్ట్‌తోనే ఢిల్లీలో కాంగ్రెస్‌కు సున్నా సీట్లు**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08 :*



ప్రజలు కాంగ్రెస్ ఇచ్చే హామీలను ఇకమీదట నమ్మేపరిస్థితి లేదని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రుజువుచేశాయని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ, కర్నాటక ఎఫెక్ట్‌తో ఢిల్లీలో కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఢిల్లీ ప్రజలు అసలు పరిగణలోకి తీసుకోలేదని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ప్రజాకంటక పాలనతో కర్నాటక, తెలంగాణలో భారీ ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో కనీసం పోటీ ఇవ్వకుండా పరువుపోగొట్టుకుందన్నారు. కాంగ్రెస్‌పార్టీని గెలిపించేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లిమరీ ప్రచారం చేశాడని, తెలంగాణలో అమలుచేస్తున్నట్లే కాంగ్రెస్ ఢిల్లీలో గెలవగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తామని బీరాలు పలికాడన్నారు. అయినా అక్కడి ప్రజలు నమ్మలేదన్నారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఇకమీదట కాంగ్రెస్ ఇచ్చే ఆచరణ సాధ్యంకాని హామీలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని ఈ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయని ఆయన తెలిపారు.




# కన్నులపండువగా శ్రీముత్యాలమ్మ వారి ద్వితీయ శోభాయాత్ర

**-భక్తజన సందోహం నడుమ ఊరేగింపుగా వెళ్ళిన అమ్మవారి గరగలు**

**-ఇంటి వద్దకు వచ్చిన గరగలకు భక్తుల ప్రత్యేక పూజలు**

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఆరవ రోజు పోటెత్తిన భక్తజనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సందర్భంగా శనివారం జాతర మూడవ రోజు భక్తులు పోటెత్తారు. ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అమ్మవారి జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా ... శనివారం ఆరవ రోజు అమ్మవారి ప్రతిరూపాలైన గరగల ద్వితీయ శోభాయాత్ర (ఊరేగింపు) కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సాయంత్రం 5 గంటల నుంచి అమ్మవారి ప్రతి రూపాలైన గరగల ఊరేగింపు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, వివిధ వేషధారణల నడుమ శోభాయమానంగా జరిగింది. మగవాళ్ళు ఆడవారి వేషధారణలతో అమ్మవారి గరగలను తలపై పెట్టుకుని గ్రామ పురవీధుల్లో ఇంటింటికి తిరుగుతూ భక్తులు ఇచ్చిన ప్రసాదాలను స్వీకరించి వారి కష్టసుఖాలను తెలుసుకుని అమ్మవారి అనుగ్రహం పొందేలా దీవించారు. జాతర జరుగు 9 రోజుల్లో మూడవ, ఆరవ, తొమ్మిదవ రోజుల్లో మూడు ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఆశేష భక్తజన సందోహాల నడుమ కన్నులపండువగా జరిగింది.



## చీపురు గుర్తును ఊడ్చేసిన ఢిల్లీ ఓటర్లు

**-బిట్రగుంట క్రాంతికుమార్**

*చర్ల, ప్రభాతవార్త :*



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం చర్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నూపా రమేష్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహ్మద్ పహీంలు మాట్లాడుతూ కుంబకోణాలకు, అవినీతి కి చిరునామాగా మారిన ఆప్ కు, కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పారని అన్నారు. ఎన్ని ఉచిత హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని, కేజ్రీవాల్ అవినీతి ని, ఉచిత హామీలను వారి చీపురు తోనే ఊడ్చి మూలన పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణలో రానున్న ఏ ఎన్నికలలో అయినా భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని, అలాగే పై బీజేపీ జెండా ఎగరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎం.డీ. పహీం, మండల మాజీ అధ్యక్షులు నక్క కన్నయ్య, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు, ఓబీసీ జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు, సీనియర్ నాయకులు సాధం లోకనాథం, ముత్తరం రత్తయ్య,గునురి రమణ,సిరిపురపు రాఘవులు, పాశిగంటి సంతోష్,గంజి వెంకట్రావు, కొండేటి చంద్ర శేఖర్,చిడెం గోపి,ముత్తరం శ్రీనివాస్, బందా మధు, చింతూరి విశ్వనాథం, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఎంవీఐ అవగాహన

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం. వెంకట పుల్లయ్య శనివారం కార్యాలయంనకు వచ్చిన లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్,వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , ట్రాన్స్పోర్ట్ వాహనాలు ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు,క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. "నన్ను ధరించు నిన్ను రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు.. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకొంటూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణ కొరకు కృషి చేయాలని కోరారు.




## అత్యంత శోభాయ మానంగా రామయ్య నిత్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామివారికి అత్యంత శోభాయమానంగా నిత్య కళ్యాణం వైదిక పెద్దలు నిర్వహించారు. ముందుగా కోవెల తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం నిర్వహించారు. అనంతరం యదా విధిగా జరిగే నిత్య పూజాది కార్యక్రమాలు సేవా కాలం నిత్యబలిహరణం నిర్వహించారు అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి యోక్త్ర ధారణ నిర్వహించి నిత్య కళ్యాణం ఘట్టాన్ని శాస్త్రోక్తంగా ఏర్పాటు చేసి కళ్యాణమూర్తులను బేడా మండలంలో ఆసీనులుగా ఉంచి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం చేయించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకొని లడ్డు ప్రసాదాన్ని స్వీకరించారు.



## రామయ్యకు స్వర్ణ తులసి పూజ:

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా అంతరాల యంలోని మూలమూర్తులకు స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు. రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం ఆరగింపు,నిత్యబలిహరణ, నిత్య హోమం, నిత్య పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో ఉత్సవ మూర్తులకు నిత్య కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణదాతలకు శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని వైధిక పండితులు అందజేశారు.

## జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ విజేత అగ్నిమాపక జట్టు

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 08.*

పినపాక ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుంచి నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా అగ్నిమాపక జట్టు నిలిచింది.ఈ సందర్భంగా శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అగ్నిమాపక జట్టు, బిటిపీఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు తలపడగా పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 68 పరుగులు సాధించగా, 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అగ్నిమాపక జట్టు నాలుగు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అగ్నిమాపక జట్టు క్రీడాకారుడు మధు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన బిటిపీఎస్ క్రీడాకారుడు రమేష్ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. అనంతరం విజేతలకు తహశీల్దార్ అద్దంకి నరేష్ బహుమతులను అందజేశారు.అనంతరం తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడంతో ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు.నిత్యం విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతతా లభిస్తుంది అన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి క్రాంతి కుమార్,ఎంపివో వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ కూనారపు ప్రసాద్,వినోద్ కుమార్, సతీష్ రెడ్డి,వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిల్లా నాగేందర్,బురా శంకర్,కీసర సుధాకర్ రెడ్డి,కట్టా శ్రీనివాస్, అత్తె లక్ష్మణ్,ముక్కు మహేష్ రెడ్డి,సనప భరత్, కొంపెల్లి సంతోష్, దిలీప్,నగేష్,కోటి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు కలెక్టరేట్ వద్ద జరిగే దర్నాను జయప్రదం చేయండి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:* గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు గ్రామ పంచాయతీ కార్మికుల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఆరు పంచాయతీల కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఫిబ్రవరి 10న సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించడం జరిగింది. అఖిలపక్ష పార్టీల నుండి పార్టీల కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, మాల మహానాడు, సీపీఐ ఎంఎల్ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది, సీఐటీయూ నాయకులు భూక్యా రమేష్, టిఆర్ఎస్ నాయకులు కొట్టి




వెంకటేశ్వర్లు, నవతన్, ఎర్రబడి శీను, చిన్న, మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, తేలిక పుల్లయ్య, సిపిఐ నాయకులు నున్న ధనుంజయ్ ,మిరియాల రాము, సాదిక్, జరుపుల మురళి, పిల్లమర్రి మురళి, ఇరుప ఎర్రయ్య, గిరిజన సంఘం నాయకులు వాసం రామకృష్ణ, సీఐటీయూ నాయకులు వీరన్న, గ్రామ పెద్దలు తేజవత్ భవసింగ్, చావా వెంకటేశ్వర రావు, ఎదులపురం గోపాల రావు తదితరులు పాల్గొన్నారు




## క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:*



వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రెండవరోజు జరుగుతున్న మెగా వీఐపీ క్రికెట్ పోటీలలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు లాల్ సింగ్ నాయక్ పాల్గొన్నారు. రెవిన్యూ వర్సెస్ మీడియా క్రీడాకారులకు కరచాలనం చేస్తూ ముందస్తుగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అదేవిధంగా ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## అక్రమ మట్టి తవ్వుతున్న జేసీబీ పట్టివేత

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:* పాల్వంచ మండలం కొత్త సూరారం సమీపంలో జేసీబీతో అక్రమంగా మట్టి తవ్వకం జరిపి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సదరు ప్రదేశానికి వెళ్లి, జెసిబి నెంబర్ టీఎస్28 హెచ్ 6064 గల జేసీబీ అక్రమంగా మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తుండగా సదరు జేసీబీని పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. సదరు జేసీబీని పాల్వంచ తహసిల్దార్ ఆదేశానుసారం పాల్వంచ టౌన్ ఎస్ఐకు భద్రత నిమిత్తం స్వాధీనపరచడం జరిగింది.



## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**కోదాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, రేళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. ,రేళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 182 మంది విద్యార్థులు సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డిలో 274 మందికి గాను 216 మంది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుఅయ్యారని తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి

– జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. వార్త దినపత్రిక 29వ వార్షకోత్సవం సంధర్భంగా వార్త స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరుగుతున్న వార్త మెగా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వార్త ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం విజయవంతం అయిన మాదిరిగానే ఈ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గంధం మల్లికార్జున రావు, శివ, మురళి, లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి ఘన విజయం

– మండలంలో బిజెపి విజయోత్సవ సంబరాలు

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:** ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వరూప థియేటర్ సమీపంలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని మరో సారి తెలియ జేస్తోందన్నారు. తెలంగాణలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటు తుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందు తుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే సీన్ రిపీట్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టి, బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జల్లారపు శ్రీనివాసరావు. బాడిషా శివాజీ. గోవిందాచారి, రావుల రాము, బొల్లం నవీన్, రమేష్, లక్ష్మీనారాయణ, వెంకన్న, స్వరూప. అక్షయ. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో బ్రహ్మాండంగా ఇంకుడు గుంత

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:*




జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ సూచనల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా శ్రమదానంతో నిర్మించిన ఇంకుడు గుంత పూర్తయింది. వర్షపు నీరు వృధా కాకుండా నీటి ఎద్దడి నివారించేలా ఇలాంటి ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయని హెచ్ఎం విద్యార్థులకు వివరించారు. శ్రమదానం, కేవలం 3000 రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ ఇంకుడు గుంత వలన కచ్చితంగా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛందంగా ఇంకుడు గుంత నిర్మించడం పట్ల నెటిజన్లు పాఠశాలను ప్రశంసించారు.

## పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈవో

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు విషయంలో, పాఠ్య బోధన విషయంలో, మధ్యాహ్న భోజన పథక నిర్వాహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈనెల 10న డివార్మింగ్ డే కావున ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలన్నారు. సందర్శనలో పలు విద్యార్థుల సామర్థ్యాలను రాత పుస్తకాలను పరిశీలించారు. మేదర్ బస్తి, సఫాయిబస్తి, గొల్లగూడెం పాఠశాలలను సందర్శించారు.



## ఢిల్లీ లోని ప్రజలు నిజాయితీకి పట్టం కట్టారు

**– బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు**



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుతో పాల్వంచలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బీజేపీ పార్టీ శ్రేణులు ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని ఆనందం వ్యక్తం చేసుకున్నారు. అనంతరం షాపుల్లో, వీధి వ్యాపారస్తులకు ,ప్రజలకు స్వీట్స్ పంచినారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు మెజార్టీగా బీజేపీ పార్టీని గెలిపిస్తున్నారు. ఈ దేశ అభివృద్ధి తోపాటు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ ఒక్కటే మార్గం అని ప్రజలు విశ్వసించారని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో అప్ పార్టీ ప్రజా ఆకర్షక పథకాలు ఎన్ని వాగ్దానాలు చేసిన ప్రజలు నమ్మలేదు అని అన్నారు ఢిల్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల నుండి బీజేపీ పార్టీ అభ్యర్థులకు పెద్ద ఎత్తిన మద్దతు వచ్చినది అని అన్నారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బీజేపీ పార్టీ పై అనేక తప్పుడు ప్రచారం చేసినా కానీ ఢిల్లీ ప్రజలు చాల విజ్ఞత తో ఆలోచించి ఓటు వేసినారు అని అన్నారు. పూర్తి అవినీతితో కూరుకుపోయిన అప్ ను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారు అని అప్ అధినేత క్రేజీవాల్‌ను కూడా ఢిల్లీ ప్రజలు నమ్మలేదు అందుకే క్రేజీవాల్ ను ఓడించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్,పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,గుండు రాజు,మాలోత్ ప్రశాంత్,వెంకన్న,అజ్మీరా రాము,బియ్యని విజయ్, కము రుద్దీన్, దొడ్డ రాంబాబు,నరేందర్,సత్యం,శ్రీను గౌడ్,హరి,కాంద్రతి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల**





**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా పాత పాల్వంచలోని షిర్డీ సాయిబాబా, మైసమ్మతల్లి దేవాలయాల నుండి జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లి అమ్మవారికి, శివునికి చీరె, సారె సమర్పించారు. శనివారం పాత పాల్వంచలోని 9 దేవాలయాల నుండి పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రిల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లికి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్దన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ లో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా... లినా జాకబ్**






**చండ్రుగొండ ప్రభాతవార్త** చండ్రుగొండ మండలంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల సుమారు 22 సంవత్సరాలు సందర్భంగా 5వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల సిస్టర్ లత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెండ్ జోసఫ్ ఆఫ్ అన్నేసి ఇండియా అధ్యక్షురాలు రెవరెండ్. లీనా జాకబ్ హాజరై కార్య క్రమలో జ్యోతి ప్రజ్వలన వెలిగించినారు అదేవిధంగా ప్రత్యేక అతిథులు గా కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు . గౌరవ అతిథులు గా మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయసెయింట్ జోసెఫ్ అనేసి ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీ రెవరెండ్. ఆన్ జోసెఫ్ మాజీ జడ్పిటిసి కొన్గండ్ల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మరియు ఆర్ సీఎం ఫాదర్ రెవరెండ్. ఇమ్మా నియేల్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండ్రు గొండ మండలంలోని మొదటి సారిగా సుమారు 22 సంవత్సరాల క్రితం ప్రైవేట్ పాఠశాలగా సెండ్ జోసఫ్ పాఠశాలను ప్రారంభించిన ఈ పాఠశాల ప్రైమరీ నుండి ప్రారంభించిన ఈ పాఠశాల 2014 15 సంవత్సరములో పదో తరగతి కు అనుమతులు పొంది ఆ సంవత్సరం నుండి గత సంవత్సరం వరకు ఈ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించి ఆ పాఠశాలకు తో పాటు ఆ స్కూలుకి ఉపాధ్యాయులకి వారి తల్లిదండ్రులకు ఈ మండలానికి మంచి పేరు సాధించిన సెయింట్ జోసఫ్ పాఠశాల క్రమశిక్షణతో పాటు అందించిన చదువు అని చెప్పవచ్చును అందుకు పాఠశాల ప్రోగ్రెస్ వింటేనే తెలుస్తుంది ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ఫీజులతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందిం చాలని మరి ముఖ్యముగా విలువ లతో కూడిన విద్యను అందించాలని లక్ష్యముతోనే ఈ పాఠశాలను ప్రారంభించినట్లు అన్నారు ప్రస్తుతం ఈ పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు సుమారు 800 మంది విద్యార్థులు ఉన్నారు వారి అందరి తో పాటు కొత్తగా పాఠశాలల జాయిన్ అయ్యే వారికి సైతం నూతన భవనం నిర్మించడం. అందులోనే విశాలమైన గదులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యను బోధించడం జరుగు తుందన్నారు అనంతరం పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు చిన్నారులు వివిధ వేషధారణలో వేస్తున్న సాంస్కృత నాటకాలు డాన్సులతో ఆ పాఠశాల మారుమోగిపోయింది కొందరు చిన్నారులు దేశ భక్తిని చాటుకునేలా సమాజంలో మానవ విలువలు గుర్తుచేసేలా నాటికలు దొర ప్రదర్శనలు అక్కడున్న వారినందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలోని విద్యార్థిని తల్లిదండ్రులు మరియు పలు పార్టీ నాయకులు స్కూల్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు







**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ములకలపల్లిలో బిజెపి నాయకుల సంబురాలు

ములకలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



దేశరాజధాని ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించడంతో మండల కేంద్రం ములకలపల్లిలో బిజెపి శ్రేణులు శనివారం సంబురాలు చేసుకున్నాయి. ప్రధాన సెంటర్‌లో మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం దుకాణ సము దాయాల్లో, వీధి వ్యాపారస్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూనెం నవీన్, కార్యదర్శి పాయం నర్సింహారావు, ఎస్సీ మోర్చ అధ్యక్షులు పాలకుర్తి ప్రసాద్, ఓబిసి మోర్చా అధ్యక్షులు కె రాంబాబు, రమేష్, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వెళ్లేసరికి మాయమైన బోర్ వెల్ వాహనాలు

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపల్ పరిధిలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల వెనకాల పట్టపగలే ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బోర్ వెల్ వేస్తున్నారు. అధికారుల అండతో బోర్ వేస్తున్నట్లు స్థానికులు గుసగు సలాడుతున్నారు. ఎవరైనా పొలం కోసం ఇంటి కోసం వేస్తే వెంటనే స్పందించే అధికారులు ఇలా అక్రమంగా స్థలంలో వేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని గుసగుసలు. రెవెన్యూ అధికారికి కొంతమంది సమాచారం అందించగా. రెవెన్యూ ఆర్ ఐ అచ్చ ఆ స్థలానికి వెళ్లగా అక్కడ బోర్ వెల్ వాహనాలు మాయమైనట్లు సమాచారం... అధికారి వారికి సమాచారం ఇచ్చాడా లేక సంవత్సరము అందుకున్న బోర్ వెల్ నిర్వాహకులు వాహనాలను మాయం చేశారా అనేది చర్చ అంశంగా మారింది.

## మునగాల లో హనుమాన్ శోభాయాత్ర

**మునగాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** స్థానిక రామలింగేశ్వర ఆలయంలో 65 వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమం లో భాగంగా గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా స్వామి వారిని తిప్పుతూ గడపగడప పూజా కార్యక్రమాలు అందుకోవడం జరిగింది. హనుమాన్ భక్త సమాజం, మహిళా భక్త సమాజం ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శుల తూముల వీరస్వామి గంధం అంజయ్య కోశాధికారి మరువాడ ఆంజనేయ శర్మ, వేట సైదారావు, బోనాల వెంకటప్పయ్య, తాటికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాలు

## 11న ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

**బోనకల్. ప్రభాతవార్త,,**

మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాలు ఈనెల 11న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ద్విదశాబ్ది సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. చైతన్యానికి ప్రతీక గ్రామంగా చెప్పుకునే రాపల్లి గ్రామంలో ప్రజలంతా ఏకమై శ్రీ కోదండ రామాలయాన్ని నిర్మించారు. అంతకు ముందు ఊరికి వెలుపల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మాత్రమే ఉండేది. భక్తులు ఇబ్బందులుపడుతున్నారన్న ఆలోచనతో 2004 జూన్ రెండవ తేదీన శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి వేద పండితుల ఆశీర్వచనముల మధ్య శంఖుస్థాపన చేశారు. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ గ్రామ ప్రజలు, భక్తులు విదారంగా వ్యవహరించారు. స్థాయికి మించి దేవాలయ నిర్మాణానికి సహకరించారు. 2005 ఫిబ్రవరి 15న వేద మంత్రోచ్చరణల నడుమ వేలాది మంది భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ కోదండరాముడు కొలువుదీరాడు. గ్రామానికి దాతల సహకారం ఈ సందర్భంగా స్ఫూరణకు తెచ్చుకోవాలి. స్థలం నుంచి మొదలు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లికి గుడి నిర్మాణం, ఆంజనేయ స్వామిని ఊరి వెలుపల నుంచి తెచ్చి గ్రామంలో ప్రతిష్టించడం, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణం, ప్రహారీ గోడ, కళ్యాణ మండపం, బోరు ఏర్పాటు వరకు గ్రామానికి చెందిన వివిధ కుటుంబాలు భూరీ విరాళాలు ఇచ్చి శ్రీ కోదండ రామాలయం భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలతో రూపుదిద్దుకుంది. అప్పటి నుంచి నిత్య పూజలతో శ్రీ కోదండ రామాలయం అలరారుతుంది. గాదె సత్యనారాయణ రెడ్డి నిర్మాణ కమిటీ ఛైర్మన్గా వ్యవహరించగా శ్రీ రామ భక్తుడు రామదాసు కుటుంబం అందించిన సహకారం, సేవలు మరువలేనివి.ప్రత్యేక పూజలు : ఛైర్మన్ద్విదశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ మందడపు చంద్రశేఖర్రావు తెలిపారు. రెండు దశాబ్దాలుగా రాపల్లి గ్రామంలో కొలువైన శ్రీ కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

## పీఎం శ్రీ స్కూల్ కు

## ముష్టికుంట్ల పాఠశాల ఎంపిక ..

### మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి శ్రీ స్కూల్ కు మండల పరిధిలోని ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఎంపికైనట్లు మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. దీనిలో భాగంగా శనివారం ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మండల



పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భాగస్వామ్య పాఠశాలల మధ్య అకాడమిక్ కో కరిక్యులర్ కార్యకలాపాలపై ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడం, జ్ఞానాన్ని పెంచుకోవడం జరుగుతుందన్నారు. ల్యాబ్, లైబ్రరీ, డిజిటల్ తరగతులు ఎండిఎం మెనూ మొదలుకు అంశాలను పాఠశాల ప్రారంభం నుండి చివరి సమయం వరకు పరిశీలించి కొత్త విషయాలను చూసి అనుభూతి పొంది వారి పాఠశాలలో అమలు అయ్యేలా చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, ముష్టికుంట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం, చేగొమ్మ విద్యుత్ ఉపకేంద్రం 33కేవీ జీళ్లచెరువు ఫీడర్ పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయం మూలానా సబ్స్టేషన్ పరిధిలోని చేగొమ్మ, ముత్యాలగూడెం, కేశవాపురం, ధర్మతండా, చింతల్తండా గ్రామాలకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా, చెట్టుకొమ్మల తొలగింపు కారణంగా ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు



దర్శనమిచ్చారు. స్వామివారి అన్నదానం కోసం హైదరాబాద్కు చెందిన నర్సింగ్ గోజు షాహంక్, కావ్య దంపతులు రూ.1,00,016లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం తరపున శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. జమలాపురం గ్రామంతోపాటు పలు



ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్శర్మ, పర్యవేక్షకులు కె.విజయకుమారి, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్శర్మ, రాజీవ్శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో బీజేపీ సంబరాలు

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించటం పట్ల శనివారం ఆపార్టీ నాయకులు ఎర్రుపాలెంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు, ఖమ్మంజిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గరికపాటి పురుషోత్తం, గ్రామశాఖ అధ్యక్షుడు పుప్పాల బాలయ్య, గడసందుల నాగేశ్వరరావు, వేల్పుల



## విజయవంతంగా

## నవోదయ ప్రవేశ పరీక్ష

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

నవోదయ విద్యాలయం పాలేరులో 9వ తరగతి, 11వ తరగతులలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రవేశానికి గాను శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. కూసుమంచి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 11వ తరగతి, పాలేరు నవోదయ పాఠశాలలో 9వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశాలకోసం సుమారు 753 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 544మంది హాజరై 209మంది గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు. అలాగే 11వ తరగతిలో ప్రవేశానికి 480మంది దరఖాస్తు చేసుకోగా 398మంది పరీక్షకు హాజరైనారని, 82మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. కూసుమంచిలో జరిగిన పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్గా మండల విద్యాశాఖాధికారి రాయల వీరస్వామి వ్యవహరించినట్లు తెలిపారు.







## మండల మాజీ డీలర్ల అధ్యక్షుడి మృతి

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

ఎర్రుపాలెం మండల మాజీ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దారా మల్లికార్జున్రావు శనివారం మృతిచెందారు. మల్లికార్జున్రావు మృతి పట్ల మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంబి సాంబశివరావు, ఆత్మకమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకటనర్సయ్య, సొసైటీ వైస్చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్బాబు, నాయకులు షేక్.ఇస్మాయిల్, షేక్.ఇమాంస, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్గాంధీ, షేక్.బాజీ, దేవరకొండ రవి, చిరంజీవి తదితరులు సంతాపం, సానుభూతి తెలిపారు.

## మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు

## తెలిపిన జీళ్లచెరువు నాయకులు

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

తమ గ్రామంలో సమస్యల పరిష్కారానికి అడిగిన వెంటనే రూ.5.30కోట్లు నిధులు మంజూరు చేయించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జీళ్లచెరువు నాయకులు తెలిపారు. శనివారం వారు మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన



మంత్రిని కలిసి శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి, దేవాలయం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు వారు మంత్రిని కలిసినట్లు తెలిపారు. అలాగే మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్లు తుంబూరి దయాకర్రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీసభ్యులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి సన్నాహక

## సమావేశం విజయవంతం

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ పిలుపుమేరకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం విజయవంతం అయినట్లు బంజారా నాయకులు తెలిపారు. శనివారం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, నాలుగు మండలాల బంజారా నాయకులు హాజరై ఈ నెల 15లేదా 16న ఈ జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, మండలస్థాయి నాయకులు, ఉద్యోగసంఘాల నాయకులు, బంజారా పెద్దలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# భద్రాద్రిలో రామయ్య సేవలో చిన్నజీయర్‌స్వామి

**-మంత్రముగ్ధులను చిన్నజీయర్‌స్వామి వారి ప్రవచనలు**

**-ప్రవచనాలలో పాల్గొన్న వందలాది మంది భక్తులు**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :







భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం శ్రీమహావిష్ణుసహస్ర పారాయణ ప్రవచనలను శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి వారి పత్యక్ష పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ తరుణంలో చిన్నజీయర్ స్వామి ముందుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు వచ్చిన ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి, అర్చకస్వాములు, వేదపండితులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని బేడా మండపంలో జరుగుతున్న శ్రీస్వామి వారి నిత్యకళ్యాణం వద్ద ఆశీనులు అయ్యి కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవితచరిత్ర,




సీతారామలక్ష్మణుల విశిష్టత, గుణగనాలను వివరించారు.

అనంతరం స్థానిక జీయర్ మఠంకు చేరుకుని వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను భక్తులకు వివరించారు. సహకరిస్తున్న దాతలకు, సేవలందిస్తున్న కమిటీ బృందానికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక ఏర్పాటు చేసిన వాహనంలో పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్రగా జూనియర్ కళాశాల క్రీడామైదానానికి చేరుకున్నారు. ఆకర్షణీయంగా అలంకరించిన వేదికలో

ఆశీనులు భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవిష్ణుసహస్ర పారాయణ ప్రవచనాలను భక్తులకు వివరింపజేశారు. వందలాది మంది భక్తులు ఈ ప్రవచనాలలో పాల్గొని తరలించారు. చిన్నజీయర్‌స్వామి వారు వివరించే ప్రవచనాలకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అదేవిధంగా భద్రాచలం చేరుకున్న జీయర్ స్వామి వారి పర్యటన సందర్భంగా భక్తుల రద్దీ నడుమ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పట్టణ సీఐ బరపాటి రమేష్, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, పట్టణ ఎస్సై విజయలక్ష్మిలు పర్యవేక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన ఎజెండా భద్రాచలం న్యాయ కళాశాల

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందే వీరయ్య మాట్లాడుతూ ... ఏజెన్సీలో తరతరాలుగా ఆనిసివేత దోపిడీకి గురవుతూ వస్తున్న ఆదిమ జాతుల కోసం భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదిమ జాతుల తరఫున కోరారు. అడవి జాతుల స్థితిగతుల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగిన సీతమ్మ తల్లిలా కొలువుతీరిన ప్రభుత్వ అధినేత పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు ప్రత్యేక చొరవ చూపి పూనుకోవాలని కోరారు. సమావేశంలో జీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ పాల్గొన్నారు.

## గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక పరిధిలో గాంధీనగర్ లో శనివారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి 2 కేంద్రంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు పూలు,పండ్లు, పసుపు కుంకుమలతో సీమంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ జగదాంబ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకునే ఆహారం గురించి ప్రోటీన్లు,మాంసకృతులు ఇనుము,ఆకుకూరలు గురించి వివరించారు. అదేవిధంగా ప్రతి నెల హెల్త్ చెకప్ చేయించుకోవాలని గవర్నమెంట్ హాస్పటల్లో నే డెలివరీలు అయ్యేటట్లు చూడాలని సూచించారు. అలాగే ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా కళా జాతర బృందం పాటలతో గర్భిణీ స్త్రీలు తీసుకుని ఆహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ఎన్జీవోస్ సంస్థ ,గ్రామస్తులు ఐసిడిఎస్ సూపర్వైజర్ జగదంబ, అంగనవాడి టీచర్ ఈశ్వరి,రచన, తార, రమాదేవి గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::


భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చిన ఓ వృద్ధురాలికి గోదావరి నది వద్ద పెనుప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే ... హైదరాబాదుకు చెందిన విజయలక్ష్మి అనే వృద్ధురాలు తన కుటుంబ సభ్యులతో శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. ఈ క్రమంలో గోదావరి స్నానం నిమిత్తం నదిలోకి వెళుతున్న క్రమంలో అదుపుతప్పి నీళ్లలో పడగా కాలు విరిగింది. గమనించిన గజ ఈతగాళ్లు (కరకు ప్రసాద్) ఒడ్డుకు తీసుకువచ్చి 108 సహాయం ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులు భద్రాచలం గోదావరి నదీ ఎవరికి ఏ హానీ సంబవించిన సహాయం చేయడానికి, ఆత్మహత్యలకు పాల్పడే వారిని రక్షించడానికి కరుకు ప్రసాద్ ముందు ఉంటాడని కొనియాడారు.



## సాంకేతికత వినియోగం విద్య అభివృద్ధికి పునాది

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతిగది బోధనలో విస్తృతంగా వినియోగించడం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయబడిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ లో లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం అనే సాఫ్ట్వేర్ ని వినియోగించి తరగతి గది బోధన ఎలా చేయాలి అనే అంశంపై జిల్లాలోని గణితము, భౌతిక శాస్త్రము, జీవశాస్త్రము, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖనిలో జరుగుతున్న ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని పాఠశాలలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేశామని వాటిని సమర్థవంతంగా వినియోగించి పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పాఠ్య బోధన జరగాలని అన్నారు. ఈ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ లో ఇన్స్టాల్ చేయబడిన లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం సాఫ్ట్వేర్ను వినియోగించి అందులో ఉన్న పాఠ్యాంశాలను పిల్లలకు విషదీకరించడం ద్వారా విద్యాభివృద్ధిని సాధించవచ్చని సూచించారు. దీనికి కొనసాగింపుగా మండలంలోని ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయునికి 11, 12 తేదీలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ వ్యవహరించగా హైదరాబాదులో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు పవన్, నాగేశ్వరరావు, రాజేష్, మోహన్ రావు, నాగరాజు, లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం సాఫ్ట్వేర్ యొక్క జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆరోగ్యంపై ఇగ్నైటింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో అవగాహన

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఇగ్నైటింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్ దగ్గర హెల్త్ అవేర్నెస్ (ఆరోగ్యం అవగాహన) ప్రోగ్రాంను శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల సాగింది. ఈ కార్యక్రమంలో ఒబేసిటీ, చక్కెర వ్యాధి, థైరాయిడ్, పీసీవోడీ, కొలెస్ట్రాల్, గ్యాస్ట్రిక్ వంటి జీవనశైలి వ్యాధులు వాటి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూట్రిషనిస్టులు భుజనాచారి, యాదగిరి సంతపురి వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరాజులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య, రాజబాబు, దుర్గాప్రసాద్, బైరి నరసింహారావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, డి. వెంకటేశ్వర్లు, పంపన సత్య నారాయణ, అక్కయ్య, ఐలయ్య, నాళం సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడం హర్షణీయమని భద్రాచలం మండల బీజేపీ నాయకులు అన్నారు. శనివారం నిర్వహించిన సంబురాలలో వక్తలు మాట్లాడుతూ .. 27 సంవత్సరాల నిరీక్షణ అనంతరం అఖండ విజయం సాధించి ప్రతిపక్షాలకు చుక్కలు చూపించి ఢిల్లీ గడ్డపై కాషాయ జెండాను ఎగరవేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో తపాసులు కలిసి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజ ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వరరావు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పిసి కేశవ్, తదితరులున్నారు.

# ప్రజా సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతిపత్రం

**రోడ్లు వెడల్పు, ఇంటి స్థలాలు, పెన్షన్ లు, రేషన్ కార్డుల సమస్యపై దృష్టి సారించిండి**

**వై శ్రీకాంత్, వై విక్రమ్**



ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఖమ్మం అసెంబ్లీ ప్రజా సమస్యలపై వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో విడోయస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో దిశిలీ పార్టీ నాయకులు చర్చలు జరిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇరవై సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో గత ప్రభుత్వం విఫలం అయింది అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో వివిధ స్కీమ్స్ పేరుతో దరఖాస్తులు తీసుకొంది అని వెంటనే ఖమ్మం అసెంబ్లీ పరిధిలో అర్హత వున్న వారికి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షలు ఇవ్వడం, మరియు పెన్షన్ లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం వేలాది కుటుంబాలు వచ్చి నివాసం వుండటంతో గత ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగింది అని ఈ నేపథ్యంలో ప్రధాన రహదారులు వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. నూతన బస్టాండ్, ముస్తఫా నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని, వాణిజ్య సముదాయాలు వున్న చోట్ల వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు డిపో రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరకు రోడ్ విస్తరణ చేయాలని, పాత దిశి. ఆఫీస్ రోడ్, మరియు రైల్వే స్టేషన్ రోడ్, పాత మున్సిపల్ నుంచి వయా రిక్కా బజార్ మీదుగా చర్చి కాంపౌండ్ వరకు, కమాన్ బజార్ రోడ్, శిశిశి రోడ్ వెడల్పు చేయాలని అదే విధంగా వంటి నగరంలో వివిధ ప్రధానమైన రోడ్ల విస్తరణ చేయాలని కోరారు. ప్రకాష్ నగర్ నుంచి శ్రీనివాస్ నగర్ మీదుగా నూతనంగా వస్తున్న రహదారి మార్పులు చేసి పేదలు వుండే గుడిసెలకు నష్టం జరగకుండా చూడాలని వారు కోరారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు తీవ్రంగా వున్నాయని, సామాన్య ప్రజలకు కార్పొరేషన్ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నెలల తరబడి తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది అని, అధికారుల ఆగడాలపై దృష్టి సారించాలి అని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, నెలలు తరబడి కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరారు. సాగర్ కాల్వపై మూడు చోట్ల బ్రిడ్జి లు ఏర్పాటు చేయాలని, రాపర్తి నగర్ బైపాస్ రోడ్ బ్రిడ్జి ను వెడల్పు చేయాలని మంత్రి దృష్టికి ప్రతినిధి బృందం తీసుకుని వెళ్ళింది. వివిధ ఏరియాలో స్మశానవాటికలు ఏర్పాటు చేసి, నగర శివార్ల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. రఘునాథ పాలెం మండలంలో నేషనల్ హైవే రావడం ఫలితాలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అక్కడ ఎన్లైటెన్మెంట్ మార్చాలని కోరారు. రఘునాథ మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్ లు ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని త్రీ టౌన్ నయా బజార్ కాలేజీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు స్టీల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని దానికి తగిన నిధులు కేటాయించే విధంగా చొరవ చూపించాలి అని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీతి జబ్బర్, దొంగల తిరుపతిరావు, శీరీ మీరా సాహెబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, బత్తుల ఉపేంద్ర, శీరీ నాగులు మీరా, పి నాగసులోచన పాల్గొన్నారు.

# భారత పౌరుల గౌరవాన్ని కాపాడటంలో కేంద్రం విఫలం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ప్రపంచ వేదికపై భారత పౌరుల గౌరవాన్ని ,హక్కులను కాపాడటంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయింది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి పాత బస్టాండ్ వద్ద మోదీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.. అక్రమాలకు దారుల పేరుతో 104 మంది భారతదేశ పౌరుల చేతులకు సంకెళ్లు వేసి పంపించిన ప్రధాని మోనంగా ఉండడానికి సిగ్గుచేటని ఆరోపించారు. భారతదేశ పౌరుల పట్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తీరును కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం దేశ పౌరులపై ఆయనకున్న ప్రేమ ఏంటో నిరూపితమైందని విమర్శించారు. అమెరికాలోని వీసాలు లేని వలస బ్రజాని కానీ కాళ్ళ చేతులకు బేడలు వేసి సైనిక విమానాలు తరలించడం దుర్మార్గమైన చర్య అని ఇది అమెరికా దురహంకార చర్య గా భావిస్తు తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇలాంటి ఆందోళనకరమైన పరిణామాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాసీనంగా నిస్సహాయంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి క్షమించ రానిదని సొంత పౌరుల పట్ల ధైర్యం మరియు నిబంధన బహిర్గతం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, దొబ్బల సౌజన్య , సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా శీదీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జల లక్ష్మీ వెంకన్న, పాకలపాటి విజయనిర్మల, శేషగిరి,చామకూరి వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మద్ది వీరారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీకుమార్, గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,నగర మైనారిటీ అధ్యక్షులు బాజాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్,వాసిం భాయ్, కిలారి వెంకట రమణ, దొడ్డా ప్రవీణ్, సంపటం నరసిం హరా వు, బండి నాగేశ్వరరావు, షేక్ పాషా, షేక్ రజి భాయ్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, తలా ల్డ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, బచ్చలకూరి నాగరా జు, కాళంగి కనకరాజు, బత్తుల బ్రహ్మారెడ్డి, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, కొత్తపల్లి పుష్ప, జ్యోతి, లక్ష్మి, సాయికిరణ్, కటిక కిరణ్ పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

**దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి**

**జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు**

**యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

ఖమ్మం, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త:



మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నాహక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మండల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇనపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త): ప్రస్తుతం సమాజంలో హైటెక్ మోసాలు, స్మార్ట్‌ఫోన్, యాప్‌ల ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో విజ్ఞాన సదస్సు నిర్వహించి ప్రభుత్వ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశనుండియే ప్రభుత్వ చట్టాలపై అవగాహన కలిగి విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్ వాడకం, ఆన్‌లైన్ ద్వారానే అన్ని విధాల పనులు, డబ్బుల మార్పిడిలు ఆన్‌లైన్ ద్వారానే జరగడంతో మోసాలకు సులువైందని సూచించారు. రోజుకో తీరుగా వివిధ రకాలుగా యాప్‌ల ద్వారాగాని, కొత్తరకంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని జాగ్రత్తలు



వహించాని సూచించారు. అపరిచితులు, అపరిచితుల ఫోన్‌నెంబర్ల పట్ల జాగ్రత్త వహిస్తు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల, తమ తల్లిదండ్రుల పట్ల బాధ్యత కలిగిఉండాలని, బాల్యవివాహాల చట్టం, ఫోక్సో చట్టం, బాలకార్మికుల చట్టం, వరకట్న వేదింపుల చట్టం, కొత్తచట్టాలు వాటి ప్రయోజనాలు, సద్వినియోగం చేసుకోవాల్సి తీరుపట్ల వివరిస్తు అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది జంపాల విశ్వ రచించిన విద్యవైద్యం జాతీయకరణ పుస్తకాన్ని గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష, స్థానిక న్యావాదులతో కలిసి ఆవిష్కరించారు. గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాషలతో కలిసి జిల్లా జూనియర్ సవిల్‌జడ్జి తిరుపతిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తొలుత జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి మండల పరిధి మర్రిగూడెంలోని శ్రీవేటవెంకటేశ్వ స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాసంస్థ బాధ్యులు ముక్కెర మల్లయ్య, గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, ఎస్సై షేక్ రియాజ్‌పాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, స్థానిక న్యాయవాదులు జంపాలవిశ్వ, కృష్ణారెడ్డి, ఎం.లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

# గంజాయి తరలిస్తున్న మహిళా ముఠా గుట్టురట్టు

**- 13కిలోలకు పైగా గంజాయి స్వాధీనం**

రఘునాథపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త): రైలులో ఇద్దరు మహిళలు ఎండు గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమావారం మేరకు రఘునాథపల్లి పోలీసులు శనివారం ఉదయం రఘునాథపల్లి రైల్వే స్టేషన్ దగ్గర కాపు కాసి అప్పుడే వచ్చిన కాకతీయ ట్రెన్‌లో తనిఖీ నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన ఇద్దరు మహిళలు ట్రెన్ దిగి పారిపోతుండగా అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి వెటర్నరీ ఆసుపత్రి వద్ద పట్టుకోవడం జరిగింది. దీంతో పోలీసులు వారి వద్ద ఉన్న బ్యాగులు సోదా చేయగా ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తుండటాన్ని పోలీసులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం....... ఒడిశా రాష్ట్రానికి చెందిన నమిత బిషోయ్ ఆమెతో పాటు ఆమె కూతురు మీనాక్షి బిషోయ్ ఇద్దరూ కలిసి శంకర్ అనే మధ్యవర్తి ద్వారా నాలుగు ఎండు గంజాయి ప్యాకెట్లను తీసుకొని హైదరాబాద్‌కు తరలించే క్రమంలో ముందుగా వారు పూరి నుండి తిరుపతికి వెళ్లే రైలులో బయలుదేరారు. అక్కడినుండి తెనాలి స్టేషన్లో దిగి,మరో నవజీవన్ ఎక్స్ప్రెస్ లో వారు హైదరాబాద్ కు వెళ్తుండగా రైలు వరంగల్ చేరుకోగానే వరంగల్ పోలీసులు రైలులో తనిఖీ నిర్వహిస్తుండగా గమనించిన మహిళలు ట్రెన్ దిగి గంజాయి బ్యాగులను ఇక్కడే రహస్య ప్రదేశంలో దాచి ఉంచిన మహిళలు పోలీసులు వెళ్ళిపోగానే దాచి ఉంచిన ఎండు గంజాయి బ్యాగులను తీసుకొని మరో సికింద్రాబాద్ వెళ్లే కాకతీయ ట్రెన్ ఎక్కి ప్రయాణిస్తుండగా స్థానిక పోలీసులకు ఇద్దరు మహిళలు గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు రఘునాథపల్లి రైల్వేస్టేషన్ వద్ద కాపు కాసిన పోలీసులు కాకతీయ ట్రెన్ చేరుకోగానే రైలులో పోలీసులు తనిఖీ చేస్తుండగా గమనించిన మహిళలు ట్రెన్ దిగి మళ్ళీ అదేరీతిలో పారిపోతుండగా వారిపై అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించి రఘునాథపల్లి రైల్వేస్టేషన్ వద్ద గల వెటర్నరీ ఆసుపత్రి వద్ద వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వారివద్ద ఉన్న బ్యాగులను పోలీసులు తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత ఎండుగంజాయిని వారివద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం వారి వద్ద లభించిన నాలుగు బ్యాగులలో కలిపి 13కిలో730 గ్రాములుగా పోలీసులు గుర్తించారు. దాని విలువ 3లక్షల 43వేల 250 రూపాయలు ఉన్నట్టు అయన తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల పెండింగ్

# సంక్షేమ పథకాలను విడుదల చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త): రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం కాలం నుండి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెండింగ్లో పెట్టి కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే విడుదల చేయాలని బిఆర్‌టియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. శనివారం పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం బుర్రి అంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఏ ఒక్క భవన నిర్మాణ కార్మికునికి సంక్షేమ పథకాలు ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. సంవత్సరంన్నర గడుస్తున్న కార్మిక శాఖ మంత్రిని నియామించకపోవడం చాలా దారుణమన్నారు. బోర్డులో వెలకొద్దు సంక్షేమ పథకాల దరఖాస్తులు



పెండింగ్‌లో ఉన్న కనీస అధికారులు కూడా పరిశీలించకపోవడం ప్రభుత్వ పరిపాలనకు నిదర్శనమన్నారు. వరంగల్ జిల్లాలో 24వేల సంక్షేమ పథకాల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని అప్రూవల్ చేయకుండా జిల్లాలో ఉన్న లేబర్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని, నాన్న సాకులు చెప్పి దాటేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సాఫ్ట్‌వేర్ అప్డేట్ పేరుతో సంవత్సరం కాలం పాటు సమయం వృధా చేశారని అనేక టెక్నికల్ సమస్యలు వచ్చిన పరిష్కరించడానికి ఎల్‌వో ఆఫీస్‌లో డాటా ఎంట్రీ ఆపరేటర్ల ను నియమించుకోవడం దారుణం అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ఎన్‌డియుకేయూ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రాంగోపాల్, మోటూరి జవీన్, బుర్రి సాగర్, విరసారపు రాజ్‌కుమార్, పేతు అశోక్, బానోతు రాము, దాసరి రఘు, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడానికి చర్యలు

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త):



రైతులకు, ప్రజలకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ డిఈ విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చావలమార్కెట్ బజార్‌లో విద్యుత్ ఏఈ మహేంద్రబాబు ఆధ్వర్యంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్వహిస్తున్న సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలో అధికంగా విద్యుత్ లోడ్ పడుతున్న ట్రాన్స్‌ఫార్మర్లకు తోడుగా మరో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లను కొత్తగా ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ మహేంద్రబాబు తెలిపారు. విద్యుత్‌ను వృధాచేయకుండా అవసరం ఉన్నంత వరకు సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఫోర్‌మెన్ సాంబమూర్తి, సిబ్బంది, సిరిపంగి నరేష్, అఫ్రోజ్, తదితరులున్నారు.

## శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో మహారుద్రాభిషేకం

**- 4వ,వార్షికోత్సవ సంబురాలకు ఆలయం ముస్తాబు**

గార్ల, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త):



మండల కేంద్రానికి 1.5కి.మి కూతవేటు దూరంలో గల రాజ్యతండా(వాంప్లతండా) గ్రామంలో గంగమ్మ వరంతో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశర స్వామి ఆలయంలో ఈనెల10 సోమవారం అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామికి మహారుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడునని ఆలయపూజారి డి.శ్రీనుస్వామి తెలిపారు. ఆలయ నిర్మాణం ప్రాణప్రతిష్ట జరిగి 3వసంతాలు నింపుకొని 4వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించబడునని అందుకు ఆలయం రంగులను అద్దుకొని, స్వామివారు అంగరంగ వైభవంగా ముస్తాబైనారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, హోమం నిర్వహించబడునని, గ్రామంలోని భక్తులు పసుపు, గంధం రంగు సంప్రదాయ దుస్తులు స్త్రీలు, పురుషులు ధరించి ప్రత్యేక శోభయాత్ర ఉంటుందని పూజారి తెలిపారు. ఈనెల10 సోమవారం పునర్వసు నక్షత్రం రావడం విశేషమని తెల్లవారు జాము గం.5.09లకు వేదపండితులు రామయణం రామాచార్యుల అర్చక బృందంచే నిర్వహించబడే స్వామివారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భక్తులు ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన కోరారు.

## ఆత్మహత్య పాల్పడిన ఆరాధ్య కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)



ఆత్మహత్యకు పాల్పడిన ఆరాధ్య కుటుంబాన్ని అన్నివిధా లుగా ఆదుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్‌కు చెందిన గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఆరాధ్య ఉరివేసుకొని తరగతి గదిలో మృతిచెందడం బాదాకరమని, ఇట్టి సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ రిజిష్టర్ పోస్టు ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాన్ని అందించారు.

## ఢిల్లీలో బిజెపి ఘన విజయం పట్ల టేకులపల్లి లో సంబరాలు

టేకులపల్లి, ప్రభాతవార్త:



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్ సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షుడు శంభు , బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హత్తి రామ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వి.హత్తి రామ్ మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణా రాష్ట్రం లోని జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్లు సాధిస్తుందని, అదేవిధంగా తర్వాత జరగబోవు తెలంగాణా శాసనసభ ఎన్నికలలో కూడా బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, ధ్రువ్ సింగ్, మంత్య నాయక్, సురేష్, నరేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రద్దీగా టేకులపల్లి వారాంతపు సంత

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జరిగే వారాంతపు సంత లో ప్రతి శనివారం వారంతపు సంత పూర్తిగా రద్దీగా ఉండటంతో వ్యాపారస్తులకు మూడు పూవులు ఆరు కాయలుగా నడుస్తున్నాయి. దీంతో వారాంతపు సంతలో కొనుగోలు,అమ్మకదారులకు టాయిలెట్స్ , షెడ్లు , ప్రధాన రహదారిపై ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు వాపోతున్నారు. కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి పక్కనే ఉండడం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. రాకపోకలకు అంతరాయం కలుగుతున్న కారణంగా పోలీసులు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, ప్రమాదాలు జరుగుతాయని భయాందోళనకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలకు చెలాలు వేయడానికి మాత్రం ఫోటోలు తీసి క్రమంలో ఉంటున్నారే తప్ప రద్దీగా ఉన్నప్పుడు పోలీసులు ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గోల్యతండా, టేకులపల్లి పంచాయతీ, అధికారులు కనీస వసతులు కల్పించట్లేదని కొనుగోలు అమ్మకదారులు ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నూలి పురుగు నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**అవగాహన సదస్సులో వైద్యాధికారి కారం మధు.**

కరకగూడెం,ప్రభాత వార్త:



మండలంలో 10వ తేది నుంచి జరగనున్న జాతీయ నూలిపురుగు నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి కారం మధు తెలిపారు. శనివారం వైద్యశాలలో సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించిన వైద్యాధికారి కారం మధు మాట్లాడుతూ,1సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు నిండిన వారికి నూలి పురుగు నివారణ కొరకు ఆలెజెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వరకు పూర్తిమాత్ర వేయించాలని సూచించారు. నూలి పురుగు మాత్రలు వేయించ కోవడం వలన పిల్లలకు రక్తహీనత నుంచి బయటకు వస్తారని పిల్లలు చురుకుగా, ఆరోగ్యంగా, జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. మండలంలో 2764 మంది ఉన్నారని తప్పకుండా మాత్రలు వేయించాలని కోరారు. వైద్యాధికారి రవితేజ, పోలెబోయిన క్రిష్ణయ్య, భవాని, వెంకటరమణ, సిబ్బంది సునీల్, పరమేశ్వరి, విమలమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు .

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

కరకగూడెం, ప్రభాత వార్త:



మండలంలోని పద్మాపురం గ్రామానికి చెందిన ఎండి హమీద్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిషల రామనాథం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 8.



మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామం పిట్టతోగులోని విద్యార్థుల చదువు కోసం ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పలకలు, ఇతర విద్యా ఉపయోగిత సామాగ్రిని శనివారం అందజేశారు.మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం ఉద్యోగి రమణ అందజేశారు. అనంతరం స్వచ్ఛంద సేవ అధ్యక్షులు తోలేం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలనే ఉద్దేశంతో శ్రీ సత్య సాయి పాఠశాల ఆదివాసి గ్రామాలలో విద్యా సౌకర్యాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అనూష, గ్రామస్తులు సంతోష్, మహేష్,ఎర్రయ్య,బిద్రి, జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించడానికి మార్గమే ధ్యానం

భూపాలపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో విద్యార్థులకు సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం సుభాష్ కాలనీ వారు ధ్యానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని, ఆరోగ్యంగా ఉండడం ద్వారా మనం లక్ష్యాలను సాధించవచ్చని ధ్యానం ద్వారా ఆహ్లాదకరమైనటువంటి జీవితాన్ని గడపవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్ .రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించడానికి విచ్చేసిన సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు మానసిక ఒత్తిడిని జయించడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఈ సంధర్భంగా దిశా నిర్దేశం చేశారు. అవగాహనలో భాగంగా విద్యార్థులకు ధ్యానం ఎలా చేయాలో ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## పూసపల్లి ఓసి పనులు ప్రారంభించాలి..

ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



ఇల్లందు మనుగడ కోసం జెకె5 ఓసి విస్తరణ (పూసపల్లి) ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సీ అండ్ ఎండి ఎన్. బలరాం నాయక్ ను కలిసి విన్నవించారు. దీంతోపాటు పూసపల్లి ఓపెన్ కాస్ట్ వల్ల నిర్వాసితులుగా మారుతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం పిట్ 3 ప్రాజెక్టు పనులను ప్రైవేటు సంస్థకు అప్పగించకుండా సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలన్నారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులను మంజూరు చేసి సహకరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన సీ అండ్ ఎండి మాట్లాడుతూ ఇల్లందు మనుగడకు ఎలాంటి ఢోకా ఉండదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యేకు తెలిపారు.

## 6 గ్యారంటీలను అమలు చేయాలి:

**న్యూడెమోక్రసీ**

ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు నరాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని ముకుందపురంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రజలకు అనేక మోసపూరిత వాగ్దానాలు చేసిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినప్పటికీ ఒక్క హామీలు కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత గ్యాస్ పథకం, తులం బంగారం లాంటి అనేక హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కారన్నారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. నాయకులు సింగం గురుస్వామి, ఎండి. సైదులు, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ

టేకులపల్లి,ఫిబ్రవరి 08 , ప్రభాతవార్త:

మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల కరపత్రాలను ఇస్లావత్ నామానాయక్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో పి.ముత్తయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం నామా నాయక్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన మండలంలోని గోలియా తండ పంచాయతీ ఇస్లావత్ బుచ్చ నాయక్ ప్రాంగణం సింగరేణి కాలనీ వద్ద సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ వేడుకల సందర్భంగా మహా భోగ్ భండారో నిర్వహించే కార్యక్రమాన్ని గిరిజన లంబాడి సోదరులు, సోదరీమణు లు అత్యధిక సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ తీర్థ ప్రసాదాల స్వీకరించాలని కోరుతున్నారు. ఒకే మాట ఒకే బాణంగా లంబాడి సోదరులందరూ ఒకే తాటిపై పయనించాలని కోరుతున్నారని తెలిపారు. ఇ.సాయి, ప్రవీణ్, రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్లు ఆలోచనలకు పదును పెట్టాలి

**అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**పొలాలు ఉన్నవారికి ఆయిల్ ఫాం పంటలు వేయించాలి**

**అంతర్ పంటలపై దృష్టిసారించాలి**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*దమ్మపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:*



కొండరెడ్లు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, ఆలోచనలకు పదును పెడుతూ జీవన స్థితి గతులను మరింతగా మెరుగు పర్చుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో భద్రాచలం ఐటిడిఎ పిఒ రాహులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. ఈ క్రమంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మౌలిక వసతులపై ఆరా తీసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలలో చదువుకున్న పిల్లలు ఉంటే వారికి తగిన శిక్షణలు ఇప్పించి ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరుగుతుందని అన్నారు. రోగాల బారిన పడినప్పుడు మూఢనమ్మకాలను నమ్మవద్దని ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. గ్రామాలలో దొరికే ఔషధ గుణాలకు సంబంధించిన మొక్కల ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల వైపు దృష్టి మళ్లేల ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పశు పోషణకు షెడ్డుల నిర్మాణం చేపట్టి పాల డైరీ సౌకర్యం కల్పించాలని, పొలాలు ఉన్నవారికి పామాయిల్ పంటలు వేయించి అంతర్ పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఉమ్మడి కుటుంబాలతో కలిసి ఉన్నవారికి బర్రెలు, మేకలు, గొర్రెలు, ఆవులు ఇప్పిస్తామని మేత కొరకు మున చెట్లు, వెరుశనగ చెట్లు, సుబాబుల్ చెట్ల మొక్కలు వేసుకునేలా శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ఐటిడిఎ ద్వారా అందిస్తున్న మౌలిక వసతులు, ఇతర అంశాలపై కొండరెడ్లకు వివరించారు. కొండరెడ్ల గిరిజన కుటుంబాలు గొడవలు చేసుకోకుండా ఆలోచనలకు పదును పెట్టి కష్టపడి పనిచేసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐటిడిఎ పిఒ బి రాహుల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మీకు కావల్సిన మౌలిక వసతుల గురించి మీ దగ్గరికి వచ్చే అధికారులకు క్లుప్తంగా తెలియజేయాలన్నారు. ప్రస్తుతం ఐటిడిఎ ద్వారా కొండరెడ్ల గిరిజన కుటుంబాలలోని యువతీ యువకులకు వెదురుతో వివిధ రకాలైన కళాఖండాలు తయారు చేయడానికి కేరళలో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. అదే విధంగా ఉత్సాహంగా ఉన్న గిరిజన కుటుంబాలకు తేనెటీగల పెంపకంపై శిక్షణ అందిస్తామన్నారు. ఇటీవల మంత్రి సందర్శించినప్పుడు గ్రామస్థుల కోరిక మేరకు



టెంట్‌హౌస్, పవర్ టిల్లర్‌లతోపాటు రూ.21.80లక్షలతో వివిధ యంత్రాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, తహశీల్దార్ వాణి, ఎంపిడిఒ రవీందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి డిఇఇ వెంకటేశ్వర్లు, డిఇ శ్రీనివాస్, ఐటిడిఎ డిఇ బాపనయ్య, ఇజిఎస్ ఎపిఒ సుధాకర్, డిఎఫ్‌ఓ కరుణాకరచారి పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పైడి సేవలు మరువలేనివి

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :*

మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో శుక్రవారం ప్రతిష్ఠించిన శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ,నవగ్రహ, విశ్వకర్మ , గాయత్రీ , దేవతల విగ్రహాలతో పాటుగా నూతన ధ్వజ స్థంబ ప్రతిష్టా కార్యక్రమానికి విశేష సేవలందించిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ను గ్రామస్తులు శనివారం ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శివ మాలాధారులు శ్రీరాముల వెంకటేశ్వరరావు ,జానకి రామాచారి గురుస్వాములను కూడా గ్రామస్థులు శాలువా తో సత్కరించటం జరిగింది. గత నెల రోజులు గా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను తమ భుజ స్కందాలపై వేసుకొని రేయి పగలు శ్రమించి న గురుస్వాములను ఎప్పటికప్పుడు తన వెనుక ఉండి సూచనలు ,సలహాలు ఇవ్వడమే గాకుండా ఆర్థిక తోడ్పాటు ను అందిస్తూ పలువురు గ్రామస్థుల మనసులను ఆకట్టుకున్న



పైడిని సత్కరించటం తమ వంతు కనీస ధర్మమని గురుస్వాములు కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం వివిధ రకాలుగా తోడ్పాటు నందించిన విరాళ దాతలకు , అన్నదాతలు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ,రేగళ్ల సతీష్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు యువకులు , గ్రామస్తులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా బిజెపి సంబరాలు

*పెనుబల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల అధ్యక్షులు బొర్రనరసింహారావు ఆధ్వర్యంలో వియం. బంజర రింగ్ సెంటర్లో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడిగల మధుసూదన్, పేర్ల మహేష్, కొనకాల వెంకటస్వామి, నాయుడు గోవర్ధన్, గాయం నాగరాజు, సత్యనారాయణ, కోట శ్రీమంతుడు, పాలెపు సతీష్,కేతేపల్లి బాను, వదినేపల్లి నవీన్, పెరుగు రవి, నాగబండి వెంకటేశ్వర్‌రావు, గోదా శ్రీను, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నిర్వహణపై డిఈ పరిశీలన

*పెనుబల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో త్రాగునీటి నిర్వహణపై శనివారం సంబంధిత శాఖ అధికారులతో రక్షిత మంచినీటి శాఖ డిఈ పరిశీలించారు. గ్రామాల్లో వేసవి కాలం దృష్ట్యా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ నీటిసరఫరాతో పాటు స్థానికంగా ఉన్న బోర్లు నిర్వహణపై నీటి సరఫరా సజావుగా సాగేందుకు పర్యటిస్తున్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉంచి, మంచినీటి సరఫరా చేసే పైపుల లీకేజీలను అరికట్టాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడకుండా పూర్తి స్థాయిచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పేద యువకుడి వైద్యానికి హెల్పింగ్ హాండ్స్ సాయం

*ధర్మపురి ప్రభాతవార్త.*

ధర్మపురి మండలం గోవిందు పల్లె గ్రామానికి చెందిన అంగలి మనోజ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా నేరెళ్ల, గోవిందుపల్లె గ్రామాలకు చెందిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ. 7500 సాయం అందించారు.

## తల్లాడ తహశీల్దార్‌గా వి.సురేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



తల్లాడ తహశీల్దార్‌గా వి.సురేష్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇంఛార్జి తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఏ. వనజ కాళేశ్వరం జోన్‌కు బదిలీ అయ్యారు. సురేష్‌కుమార్ గతంలో గిర్దావర్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారనే పేరుంది. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు గిర్దావర్ ఎం. భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, సిబ్బంది మిర్జా జానీ షరీఫ్, నల్గొండ శ్రీను, షేక్ సాజిద్, కోలా వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ, ధరణి ఆపరేటర్ రవి తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతని పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. మండలానికి దాదాపు మూడు వేల దరఖాస్తులు వచ్చాయని, ఆదివారం నాడు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## బిజెపి గెలుపు పట్ల తల్లాడలో సంబరాలు

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*



ఢిల్లీలో అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని బిజెపి పార్టీ విజయం పట్ల ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవకి వాసుదేవరావు, తేజావత్ బాలాజీ నాయక్, సంగీతం సాయిచంద్, చోడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు, వేము అశోక్, సలిగంజి పుల్లారావు, బత్తుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద స్వామి విగ్రహ ప్రతిష్ఠ

*తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో శ్రీ వీరబ్రహ్మేంద స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వీరబ్రహ్మ మఠం ఆస్థాన పండితులు శ్రీ రామడుగు నరసింహాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.



## వైరా మసీదు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

### అధ్యక్షునిగా షేక్ రసూల్

వైరా,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో గల హజరత్ అలి ఇట్నెతాలీబ్ మస్జిద్(మర్కస్) కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా శుక్రవారం మత పెద్దల సమక్షంలో వైరా మసీదులో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా షేక్ రసూల్ సాహెబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ మీరా, (కొండా) సెక్రటరీ షేక్ గౌస్, ట్రెజరరీ షేక్ అబ్దుల్ రెహమాన్, గౌరవ సలహాదారులుగా షేక్ సోందు సాహెబ్, షేక్ వలిజాన్, (రిటైర్డ్ హెచ్ఎం) సమాచార శాఖ సయ్యద్ అతావుల్లా, మరో 8మంది కార్యవరనగ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూ తనపై నమ్మకంగా నన్ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపి మీ యొక్క నమ్మకాన్ని వమ్ము చేయనని వైరా షాదీఖానా నిర్మాణము అర్ధాంతరంగా నిలిచింది. అది త్వరితగతిన పూర్తి చేయుటకు వైరాలో ఈద్గా స్థలం లేనందున వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మసీదు లోపల పలు అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది. అవి కమిటీ సహకారంతో పూర్తి చేసానతనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ముస్లీం మత పెద్దలు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ సోందు సాహెబ్, వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్వర్, మసీదు కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మీరా, షేక్ కౌసర్, షేక్ రంజాన్, సయ్యద్ అహ్మద్, షేక్ యాదుల్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎంఈవో వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

### సేవలను ప్రశంసించిన ఎంఈవో

### వెంకట్,ఎంఎన్‌వో నాగేశ్వరరావు

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండల విద్యాశాఖాధికారిగా సుమారు 2ఏళ్లపాటు బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన కొత్తపల్లి వెంకటేశ్వర్లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.గోవింద్రాల ప్రభుత్వజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కొత్తపల్లిని సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.అదే విధంగా ఎంఈవోగా బాధ్యతలు చే

పట్టి విద్యాభివృద్ధికి,ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గుగులోత్ వెంకట్‌ను కూడా ఘనంగా సన్మానించారు.మండల నోడల్ ఆఫీసర్, గోవింద్రాల హైస్కూల్ హెచ్ఎం బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌వో నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమగ్ర విద్యాభివృద్ధికి, సమాజ అభ్యున్నతికి ముఖ్యంగా ఎస్ఎస్సీలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలవాలని అన్నారు.చేసే పనిని బట్టే సమాజంలో గౌరవప్రధమైన ఉపాధ్యాయ వృత్తికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్, ఎంఈవోలు, ఎంఎన్‌వో పై ప్రత్యేకంగా కవితలు రాసి ఆలపించి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు.ఘనంగా నిర్వహించిన ఈ వీడ్కోలు సన్మానోత్సవంలో ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి, కోటేశ్వరరావు, రమేష్, నిర్మల, జిల్లా నాయకులు కొండి కుమారస్వామి, తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్‌లో మూసిన గేట్లను తొలగించాలి

వైరా,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:




వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ వెనక ఉన్నరెండుప్రధాన గేట్ల మూసివేతను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రయాణీకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు గేట్లు మూసివేతను ఎత్తివేయాలని ఆర్‌టిసి బస్సు స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి బస్టాండ్‌కు నాలుగువైపులా రహదారులు ఉన్నాయని, అలాంటి రహదారి గేట్లను మూసివేయడం వలన మధిర రోడ్డు రింగు రోడ్డు సెంటర్‌లో ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,వెంటనే మూసివేసిన గేట్లను తొలగించాలని వైరా బస్టాండ్‌లో వినతిపత్రం అందజేశారు. నిత్యం వైరా బస్టాండ్ రద్దీతో కూడుకుందని, దీనివలన ప్రయాణీకులు వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మూసివేసిన గేట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, సిపిఐ పార్టీ నాయకులు మిట్టపల్లి రాఘవరావు, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బండిపాడు రేషన్ షాప్‌కు తాళం వేసిన గ్రామస్తులు

### డీలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలి

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బండిపాడు రేషన్ షాప్‌కు గ్రామస్తులు శనివారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు.రేషన్ డీలర్ కుమారుడును నిలదీశారు.సక్రమంగా బియ్యం పంపిణీ చేయకుండా బయట మార్కెట్‌కు తరలిస్తున్నాడని ప్రజలు ఆరోపించారు.రేషన్ షాపు 2,3రోజుల కంటే ఎక్కువ రోజులు తీయడం లేదని తాము బియ్యం కోసం వస్తే బియ్యం లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.సంబంధిత డీలర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.బండిపాడు,బర్లగూడెం 2 రేషన్ షాపుల్లో బియ్యం నిల్వలలో తేడాలను గమనించిన అధికారులు బర్లగూడెం గ్రామానికి చెందిన డీలర్ లక్ష్మణ్ పై రెండు 6ఏ కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లై ఇన్సిపెక్టర్ పవన్ విలేకరులకు తెలిపారు.ఈ డీలర్ పై ప్రజలు నుండి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు బండిపాడు, బర్లగూడెం రేషన్ షాపులను తనిఖీ చేశారు.రేషన్ బియ్యం లెక్కల్లో భారీ తేడాలను గుర్తించారు.బండిపాడు రేషన్ షాపులో 21.05క్వింటాలు రేషన్ బియ్యం ఉండాల్సి ఉండగా కేవలం 4క్వింటాలు మాత్రమే ఉన్నాయి.బర్లగూడెం రేషన్ షాప్‌లో 51.25క్వింటాలు రేషన్ బియ్యం ఉండాల్సి ఉండగా 13.00క్వింటాలు మాత్రమే ఉన్నట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు.55.30క్వింటాల రేషన్ బియ్యం కనపడకుండా పోయాయి.దీంతో సదరు డీలర్ పై 2 6ఏ కేసులు నమోదు చేసి స్దానిక తహాశీల్దార్‌కు స్టాక్ ను అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.ఈ 2 షాపులను తాత్కాలికంగా బర్లగూడెం డీలర్ వినయ్ కుమార్‌కు అప్పగించిన్నట్లు తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు.






## వెంపటి రంగారావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కట్ల రంగారావు

వైరా,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:



వైరా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు వెంపటి రంగారావు నాలుగు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలోచికిత్స పొందుతూ ఆకస్మికంగా మరణించారు. శనివారం ఆయన నివాసంలో దశదిన కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంపటి రంగారావు దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని ఉన్న ఏకైక కార్యకర్త రంగారావు అని అన్నారు. పార్టీకి ఒక ముఖ్య కార్యకర్తని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అనాననరు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన వేద వర్షిత

వైరా,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:



వైరా జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 6వ వార్డుకు చెందిన చీదిరాల వేద వర్షిత ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్) ఎంపికైంది. కొన్ని వేల మందికి రావాల్సిన ఈ పరీక్షకు వైరా నుండి వేద వర్షిత ఎంపికైంది. వేద వర్షిత సాధించిన ఈ విజయానికి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకటమల్లేశ్వరి, ఉపాధ్యాయులు గాయత్రి రమాదేవి, నాగమణి, సుశీలరాణి, రామలక్ష్మి, ట్యూషన్ మాస్టర్ బాదంశెట్టి వాసు అభినందనలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ అనంతరాములు

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు పోలెబోయిన ముత్తయ్య, నర్సమ్మ దంపతుల కుమారుడు వివాహ వేడుక ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది.ఈ వేడుకలో కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు, నాగమణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అనారోగ్యంతో పంచాయితీ కార్యదర్శి మృతి

కల్లూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



గతంలో కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో విధులు నిర్వహించిన కల్లూరు పట్టణం విద్యానగర్‌కు చెందిన జినుగు సీతారాములు శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. సీతారాములు ప్రస్తుతం సత్తుపల్లి మండలం, బేతుపల్లి గంగారం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. సీతారాములు మృతిపట్ల గ్రామపంచాయితీల అధికారులు, సిబ్బంది పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కల్లూరులో బిజెపి సంబరాలు

కల్లూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



కల్లూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కౌన్సిలర్ నెంబర్ బుర్రి వెంకటరామయ్య అధ్యక్షతన ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని పురస్కరించుకొని శనివారం కల్లూరు సెంటర్లో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్‌కుమార్, పసుపులేటి సుబ్బారావు, రంగు రవి, వంగల శ్రీను, రాచబంటి శ్రీను, మాడిశెట్టి విజయ్‌కుమార్, కురివేల కృష్ణమాచారి, కేలేతో కృష్ణ, పానుగంటి కృష్ణయ్య తదితరులు

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సింగరేణి ప్రభావిత ప్రాంతమైన మండల పరిధిలోని కిష్టారం, అంబేద్కర్ నగర్ కాలనీ, వాసులకు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం వి నరసింహారావు ప్రారంభించగా వైద్య శిబిరానికి వచ్చిన రోగులను వైద్యాధి కారిణి డాక్టర్ శిరీష పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి హాజరైన వారికి బ్లడ్ టెస్ట్ షుగర్ టెస్ట్ ఎక్స్ రేలు తదితర పరీక్ష లు నిర్వహించి వారికి కావలసిన మందులను సింగరేణి ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ పంచాయతీ కార్య దర్శి రమణ గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.

## తమ్మిన వారి ఇంట పెళ్లి సందడి హాజరైన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే

సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సత్తుపల్లి మండలం యాతాల కుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు తమ్మిన రవికుమార్ ఇంట శనివారం పెళ్లి సందడి నెలకొంది. తమ్మిన రవికుమార్ శైలజ దంపతుల కుమార్తె ఆశ్రిత అన్వేష్ లా వివాహ వేడుక తమ్మిన వారి ఇంట శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈవివాహ వేడుకలకు రాష్ట్ర వ్యవసాయచేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబులు హాజరై నూతన వధూవరులు ఆశ్రిత అన్వేష్ లను ఆశీర్వదించారు. వారితోపాటు ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు ఉడతనేని అప్పారావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష॥ వేలు విరాళం ఇచ్చిన" తోట "

సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాత వార్త



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం వచ్చే నెల 9వ తేదీన జరుగుతున్న దృష్ట్యా తమ వంతు ఆర్థిక సహాయం చేయాలని దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన తోట రమేష్ బాబు భార్య జానకి పద్మజా దేవిలు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం (స్వర్గీయ తోట వెంకట్రావు బేబీ సరోజినీ ) వారి కుటుంబీకులు వినయ్ కిషోర్ భార్య దేవి శ్రీ కీర్తి మిరియాల నాగ వెంకట సాయి అభిషేక్ భార్య లక్ష్మి ప్రీతి కుమార్తె లక్ష్మీ జాన్వి లు శనివారం స్వామివారి సన్నిధికి వచ్చి రూ 1,11,116 లు విరాళం ఆలయ కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. వారిని వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది.

# రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

బీబీనగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

మండలంలోని చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ బద్దం అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య, కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి పాల్గొన్ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రేషన్ డీలర్ల సంఘం నుంచి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోనుకొండ సంజీవరావు, మండల కోశాధికారి కే అనురాధ, డీలర్లు తాళ్ల ఉమారాణి, ఏం బాలమణి, బాలు నాయక్, లక్ష్మీబాలన్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక పక్షపాతి "జనక్ ప్రసాద్" పై విమర్శలు తగదు

సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాత వార్త



కార్మిక పక్షపాతి కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకుడు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పై టీబీజీకేఎస్ నాయకులు విమర్శించడం సరికాదని స్థానిక ఐఎన్టీయూసీ నేతలు అన్నారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి లో ఐఎన్టీయూసీ నేతలు శనివారం పత్రికలకు తెలిపారు. జనక్ ప్రసాద్ సింగరేణి ఉద్యోగుల వారసులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నటువంటి వయోపరిమితి పెంపు విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి 35 40 సంవత్సరాల వయసు పెంపు చేపించారని , సింగరేణి కార్మికులకు ఎలాంటి చెల్లింపులు లేకుండా కోటి రూపాయల ఇన్సూరెన్స్ కవరేజ్ చేపించిన ఘనత కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ దని తెలియజేశారు. కార్మికుల పక్షాన నూతన హక్కుల సాధనకు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , సెంట్రల్ కమిటీ నాయకులు రామారావు , అశ్వక్ , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రషీద్ , తిరుమల రావు , రమేష్ , సుందర్ , రవిబాబు , మున్వర్ ఖాన్ , మాటేటి రమేష్ , అన్వర్ జానీ , నరేందర్ , పొట్టి కిరణ్ , కొమురయ్య , నాగేందర్ , మోసిన్ , చెరుకు రాజు , సుదర్శన్ , దాసరి శ్రీనివాస్ , శ్రీధర్ , సుధాకర్ , రాజేందర్ , లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## 1 న దివ్యాంగుల ఎంపిక శిబిరం కమిషనర్ నరసింహం

సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ హైదరాబాదు వారు ఏ ఎల్ ఐ ఎం సి ఓ నిపుణుల సహకారంతో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 11వ తేదీన ఎంపిక శిబిరం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కొండ్ర నరసింహం శనివారం పత్రికలకు తెలిపారు. వయోవృద్ధులకు చేతి కర్రలు వాకర్సు వినికిడి యంత్రాలు, శారీరక దివ్యాంగులకు అవసర మగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్స్ కృత్రిమ కాళ్లను ఎంపికైన వారికి అందజేయుటకు ఈ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగిందని కమిషనర్ తెలిపారు. బ్యాటరీ సైకిల్: శరీరక దివ్యాంగులు దిగువ అవయవాల్లో ( కాళ్లలో ) తీవ్రమైన వైకల్యం కలిగి ఉండి మరియు ఎగువ అవయవాలు ( రెండు చేతులు ) మంచి స్థితిలో( సాధారణంగా) ఉండే వాహనం నడపగలిగే ఉండేవారు అర్హులు. వైకల్యం 80 శాతం ఆపై ఉండాలి వయసు 16 సంవత్సరాలు పైబడి ఉండాలి. ( సంవత్సరాల ఆదాయం 2,70,000 లు మించకుండా) ఉండాలి.( తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ హైదరాబాద్) చే ఇదివరకే మోటో రైజెడ్ వాహనం పొందిన వారు బ్యాటరీ ట్రై సైకిల్ పొందుటకు అనర్హులు. కాలిపర్స్ : శారీరక దివ్యంగులు దిగువ అవయాలలో ( కాళ్లు) పోలియో, మస్తిస్కా పక్ష వాతము కలిగిన వారు అర్హులు. ఈ శిబిరంలో కొలతలు మాత్రమే తీసుకోబడునని తదుపరి వాటిని తయారు చేసి మరొక శిబిరము ఏర్పాటు చేసి అమ ర్చబడునని కమిషనర్ నరసింహన్ తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వాళ్ళు వయోవృద్ధులు ఏడాదికి 1,80,000 ఆదాయం మించకుండా, ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ ఫోటో తో హాజరు కావాలి. శరీరక దివ్యాంగులు సంవత్సర ఆదాయం రెండు లక్షల 70 వేలకు మించకుండా, దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బిపిఎల్ రేషన్ కార్డు, పైన తెలిపిన అర్హత గల వైకల్యం గలవారు మాత్రమే 11 వ తేదీ బాలికల హైస్కూల్లో ఏర్పాటుచేసిన శిబిరానికి రావాలని అర్హత లేని దివ్యాంగులు ఇతర రకాల దివ్యాంగులు హాజరై ఇబ్బంది పడవద్దు అని కమిషనర్ నరసింహన్ తెలియజేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## -ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేలకొండపల్లి ఎంపిడిఓవో యం.యర్రయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఓటర్ల జాబితా ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామంతా సిద్దంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. 18 ఎంపిటిసిలకు గాను 94 పోలింగ్ కేంద్రాలను, 32 గ్రామ పంచాయతీలకుగాను 300 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపిటిసిలకు మండల కేంద్రంలోని ఐదు ప్రభుత్వ కార్యాలయాలలో నామినేషన్‌ల కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అలాగే, గ్రామ పంచాయతీ పాలకవర్గాల నామినేషన్ల కోసం 10 నామినేషన్‌ల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మండలం లోని ఎంపిటిసి, సర్పంచ్‌లకు సంభందించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల ఎంపికను పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. మండంలో ఎన్నికలకు సంభందించిన పనులను పూర్తి చేసి సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

గువ్వలగూడెం గ్రామంకు చెందిన పాలడుగు వెంకటయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న



నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతుడు పాలడుగు వెంకటయ్య భౌతికాయంను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకుడు మరికంటి రేణుబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## -ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి కమ్యూనిటి



హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌కు ఏఐటియుసి ఆధ్వర్యంలో హస్పిటల్ కార్మికులు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించకపోతే రాభోయే రోజులలో నిరవధిక సమ్మె చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మినారాయణ, ఆసుపత్రి కార్మికులు హీరాలాల్, కమల, సాయి, సైదా, అనిత, వీరాకుమారి, సుజాత, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం శ్రీనివాసరావును సన్మానించిన జిల్లా కలక్టర్

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

ఈ నెలలో పదవి విరమణ చేయనున్న చెరువుమాధారం జెడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మందడపు శ్రీనివాసరావును ఖమ్మం లోని జిల్లా పరిషత్‌కార్యాలయం లోని సమావేశ మందిరం నందు జరిగిన జిల్లా హెచ్‌ఎంల సమావేశంలో జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖర్‌శర్మ, నేలకొండపల్లి



ఎంఇవో బి.చలపతిరావు, జిల్లా హెచ్‌ఎంల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు శనివారం భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, జూనియర్ అసిసె ్టంట్ లక్ష్మికళ్యాణి, భక్తులు సాయి కిరణ్, కోలేటి నారాయణ, గార్లపాటి నర్సి ంహరావు తదితరులు పాల్గొన్నారు.




# నీటి ఎద్దడి రాకుండా చర్యలుతీసుకోవాలి : ఈఈ

## కూసుమంచిలో పర్యటించిన మిషన్‌భగీరథ ఈఈ పుష్పలత

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ పుష్పలత అన్నారు.



శనివారం ఆమె కూసుమంచి ఏఈ రంజిత్‌రెడ్డితో కలిసి మండలంలోని నేలపట్ల, నాయకన్‌గూడెం, కూసుమంచి గ్రామాలలో ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీరు వస్తుందా..? రావట్లేదా...? పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎక్కడాకూడా నీటి సమస్య రానీయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భగీరథ నీరు రాకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకే ముందుస్తుగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలో మరమ్మతులకు గురైన చేతిపంపులు, బోర్లు రిపేరు చేయించి నిరంతరం తాగునీరు అందేలా చూడాలని, చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్‌రెడ్డి, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ విజయంపట్ల సంబురాలు

**కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**

దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయదుందుభి మోగించి, ప్రతిపక్షాలను కోలుకోలేని విధంగా దేశ రాజధాని ప్రజలు తీర్పు ఇచ్చారని జిల్లా నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని చౌరస్తాలో మండల నాయకులు, కార్యకర్తలు విజయోత్స వ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి సీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ఎక్కువ స్థానాలలో విజయం సాధించడం ఖాయం అని జోస్యం చెపప్పారు. అనంతర కాలంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కూడా విజయం సాధించి ఈ సారి ముఖ్యమంత్రి పీఠం బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలు సరైన సమయంలో గొప్పతీర్పు ఇచ్చి ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరిచారని వివరించారు. దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తుందని, కాంగ్రెస్ 70 స్థానాలలో కనీసం ఖాతా తెరవలేదని, కాంగ్రెస్ పని అయిపోయిందని ఆ పార్టీ జాతీయ నాయకులు ప్రచారం చేసినా ప్రజలు ఆదరించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనతో జనం విసిగిపోయారని, అందుకే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌ను జనం ఆదరించడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బెల్లం మురళి, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాసరెడ్డి, మంద చంద్రశేఖర్‌గౌడ్, బద్దం వెంకటరెడ్డి, పిట్లల వేణు, గుండా విజయ్‌పాల్ రెడ్డి, కూరపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజేపి నేతలు సంబరాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజేపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బిజేపి నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. బిజేపి జిందాబాద్, ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాధాలు చేసారు. ఈ సందర్బంగా మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ డిల్లీలో బిజేపి గెలుపు ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనకు నిదర్శనంగా ప్రజలు తీర్పు నిచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బిజేపి నాయకులు మన్నె కృష్ణారావు, భవనాసి దుర్గారావు, షేక్.షరీఫుద్దీన్, మల్లెబోయిన గోవిందరావు, సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, గెల్లా సాయి, కంటు లక్ష్మీనారాయణ, కొండలు, అల్లు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్2025

## - విజేతలకు బహుమతులు

## అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త: గత మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీస్ శాఖలోని అన్ని






విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్‌లను తిలకించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు. వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు, సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్‌ను అందజేశారు. పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని, క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్‌తో ఎస్పీ గారికి గౌరవ వందనాన్ని సమర్పించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి



మేరకు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు ,సిబ్బంది తమ ఆనందత్వాలను వ్యక్తపరిచారు.

# జనక్ ప్రసాద్ మానసిక పరిస్థితి బాగాలేక ఏమో మాట్లాడుతున్నారు

## - సమావేశంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్

## సెక్రటరీ కాపు కృష్ణ, కూసన వీరభద్రం

రుద్రంపూర్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త: టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపైన ఐఎన్టీసీ నాయకులు జనక్ ప్రసాద్ తప్పుడు మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన నాటినుండి ఆమె సింగరేణి కార్మికులకు మాజీ సీఎం కేసీఆర్‌తో మాట్లాడి అనేక హక్కులు తీసుకురావడం జరిగిందని, అవేమీ కాదని మానసిక పరిస్థితి బాగోలేక జనక్ ప్రసాద్ మాట్లాడుతున్నారని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, కూసన వీరభద్రులు అన్నారు. రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... సకలజనుల సమ్మె కాలానికి సమ్మె చేసి నష్టపోయిన జీతం తిరిగి చెల్లించడం. తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం, 3200 పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు ఒకే దఫా ఉద్యోగం ఇప్పించడం, కరెంటు కటింగు వన్ పర్సెంట్ కోలిండియాలో లేనివిధంగా నిలుపుదల చేయడం, కోలిండియాలో లేని విధంగా మ్యాచ్ గ్రాంట్



పదికి పది లక్షల కలిపి ఇవ్వడం, గతంలో ఉన్న యూనియన్లు ఏసీ కోసం 1500 రూపాయలు కరెంట్ బిల్లు కడతామంటే ఒప్పుకొని యాజమాన్యం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు చొరవతో ఉచితంగా ఏసీలకు కరెంటు ఇవ్వడం జరిగిందని అన్నారు. కోలిండియాలోలేని తండ్రులకు కార్పొరేట్ వైద్యం కోటి రూపాయల వరకు ఖర్చు పెట్టే విధంగా చేయడం జరిగిందని, వృత్తి పన్ను 1 శాతంను శాశ్వతంగా రద్దు చేయడం జరిగింది. ప్రాఫిట్ బోనస్ 16శాతం ఉన్నదానిని 32శాతం వరకు మొత్తం నికర లాభంలో నుండి ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పుడున్న యూనియన్స్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా 4700 కోట్ల నుండి 2289 కోట్లు పక్కనపెట్టి 16.7 శాతంగా 2411కోట్లను పంచడం జరిగిందని అన్నారు. ఐ ఎన్ టియూసి గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరు మీద కార్మికులకు 4000రూపాయలు చొప్పున ఇచ్చి దాదాపు 10,000మంది కార్మికులను తీసివేసి వారి పొట్ట కొట్టడం జరిగింది. ఇటువంటి గొప్ప ఘన కీర్తి కలిగిన ఐఎన్టిసి యూనియన్ నాయకులు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితని, మిర్యాలరాజి రెడ్డిపై తప్పుడు మాటలు మాట్లాడటం ఎంతవరకు సమంజసం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు రాబోయే ఎలక్షన్లలో కార్మికులే బుద్ధి చెప్తారని, జాతీయ సంఘాలని చెప్పుకుంటుంటారని, కోల్ ఇండియాలో మీకు ప్రాతినిధ్యం ఎక్కడిది. యూనియన్ ఎలక్షన్ల ముందు అనేక వాగ్దానాలు చేశారు 250 గజాల ఇంటి స్థలం ఇప్పిస్తానన్నారు, 20 లక్షల వడ్డీ లేని రుణము ఇస్తానన్నారు, పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ రద్దు చేపిస్తామన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ మెంబర్స్ రా సూరి శంకర్, కాగితపు విజయ్ కుమార్,మీసాల మురళి, అశోక్,రవి వర్మ,సూర్యనారాయణ, సూరజ్ రాజకుమార్, తిరుపతి, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాట్మెంటన్ పోటీలను ఏ లోటు లేకుండా నిర్వహిస్తున్నాం

## - బ్యాట్మెంటన్ అసోసియేషన్

## జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త: కొత్తగూడెంలో 10వ రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాట్మెంటన్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి మెమోరియల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో 35 ప్లస్ ,75 ప్లస్ మెన్ అండ్ ఉమెన్ పోర్ట్ ఈ పోటీల్లో సుమారు 500 మంది పాల్గొనడం జరిగింది. కొత్తగూడెంలోని హనుమాన్ ఇండోర్ స్టేడియం



నందు రాష్ట్రస్థాయి పోటీలు ఇదే మొదటిసారి జరిగింది. విన్నర్స్, రన్నర్స్ కి సర్టిఫికెట్స్ మరియు మెమొంటోస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాసపల్లి రాజేందర్ ప్రసాద్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనీలు (పిఈటిలు) లావణ్య, రేణుక ,బ్యాడ్మింటన్ సీనియర్ ప్లేయర్స్ అర్జున్ రెడ్డి, సునీల్ కుమార్ ,శివ నాగరాజు, ఫణి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు పీఆర్‌పీ

# ఇవ్వాలని జీఎంకు వినతి

రుద్రంపూర్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) ఇవ్వాలని కోరుతూ ఏరియా జీఎం శాలెంరాజుకు సీఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా కమిటీ సభ్యులువినతి పత్రాన్ని అందించారు. కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహారావు, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ పెర్ఫార్మెన్స్ రిలేటెడ్‌పే (పీ.ఆర్.పీ) ని ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ఆర్థిక సంవత్సరం 2022-23, 2023-24లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అధికారుల పాత్ర ఎంతగానో ఉందని దానికి సంబంధించిన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీ.ఆర్.పీ)ని ఇంతవరకు అధికారులకు అందజేయ లేదని, వెంటనే పీఆర్‌పీ ఇవ్వాలని కోరారు. కోల్ ఇండియా సంస్థ జూన్ 2024 లో చెల్లించారని కానీ మన సింగరేణి సంస్థలో ఇంతవరకు ఆ ఊసే లేదని అధికారులు అసంతృప్తి, ఆందోళన చెందుతున్నారని సరైన వసతులు లేకున్నా కూడా, సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న అధికారులను ప్రోత్సాహ పరిచే పెర్ఫార్మెన్స్ రిలేటెడ్‌పే (పీ.ఆర్.పీ) ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ రమేష్, అబ్బీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్, జాయింట్ ట్రెజరర్ వై.వి. రావు, బీఈసీ సభ్యులు యాదగిరి, శేషశ్రీ, కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ సభ్యులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డి ఆరోపణలను తీవ్రంగా

# ఖండించిన ఐఎన్‌టీయూసీ నేతలు

రుద్రంపూర్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త: రుద్రంపూర్ ప్రాంగణంలో జరిగిన ఐఎన్టియుసి అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌పై టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఆరోపణలు చేయడంపై కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు రాజి రాజిరెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జనక్ ప్రసాద్ కార్మిక పక్షపాతి, ఉద్యోగుల పిల్లలకు కారుణ్య ఉద్యోగాలలో 35 సం: రాల నుండి 40 సంవత్సరాలు పెంచడంలో వారు ముఖ్యమంత్రితో మాట్లాడి పెంచడం జరిగిందని అన్నారు. కార్మికుల పక్షాన ఉండి వారు సింగరేణి సంస్థ సీఎండీతో మాట్లాడి అనేక సమస్యలు పరిష్కారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. టీబీజీకేఎస్ నాయకులు రాజిరెడ్డి ఐ ఎన్ టి యుసి జన ప్రసాద్ ఎదుగుదల ఓర్వలేక వారిపై నిందారోపణలు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కె గౌస్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమారస్వామి,ఎం.డి.సత్తార్ పాష,ఈ. మోహన్ రెడ్డి,కే.నటరాజ్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐమన్స్, కలవాల శ్రీనివాస్, వెంకటస్వామి, జల్లి కిరణ్, నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్, కే.కుమార్, కె. నాగేశ్వరరావు, బి. గోపాల్, బాబుదిన్, చందులాల్, క్రాంతి కుమార్, దాసరి రవీందర్, నరేష్, లెనిన్ బాబు, నాగుల శంకర్, శ్రీకాంత్ శర్మ, రమాకాంత్, చిరంజీవి, కట్ట నరసింహారావు, ఖాజా పాష, కోలుగూరు వెంకటస్వామి, డి. సమ్మయ్య, గట్టయ్య శ్రీనివాస్, జాన్సన్, నాగేశ్వరరావు, నరేష్, రాజశేఖర్, మహేశ్వర రావు, నాయకులు కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

